**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను..
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 24-07-2025 | సంపుటి : 11 | సంచిక : 172 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# మంత్రి లోకేష్ చొరవతో విశాఖకు పెట్టుబడుల వరద!

**50వేల ఉద్యోగాలు కల్పించే 20,216కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం**

**ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా ఐటి, డాటా సెంటర్లు, జిసిసిలపై దృష్టి**



అమరావతి(విజయసారధి):రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటి రంగంలో 20,216కోట్ల పెట్టుబడులు, 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషితో విశాఖ ఐటి హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేష్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆరోజున ఎంఓయులు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 25వేల ఉద్యోగాలు, ఎఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటుచేయడం ద్వారా 10వేలమంది ఉద్యోవగాశాలు కల్పించనుంది. అదేవిధంగా ఎస్ఐపిబి ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డాటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బివిఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటుచేయబోతోంది. తాజా ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15వేలమందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రఖ్యాత ఐటి సంస్థలైన టిసిఎస్ (12వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1583కోట్ల పెట్టుబడి, 8వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేష్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి), డాటాసెంటర్ల పై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్ లో లోకేష్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో యువనేత జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు. పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

# విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు: సీఎం చంద్రబాబు



అమరావతి, జులై 23: విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు రాబోతున్నాయని, భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. మౌలిక వసతులకు లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలని అన్నారు. రూ. 16,466 కోట్లతో సిఫి డేటా సెంటర్ ఏర్పాటు సహా ఎన్నో అద్భుతాలు విశాఖకు మణిహారాలుగా మారబోతున్నాయని చెప్పారు. రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు 9వ గాఎఖః ఆమోదం తెలిపిందని, ఫలితంగా 4 కంపెనీల ద్వారా 50 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు కలుగుతాయని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఇమేజ్ మరింత పెరుగుతుందని నారా లోకేష్ అన్నారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

**ఆ రోజు రాత్రి ధన్ఖడ్ రాష్ట్రపతిని కలిశారా**

**జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు**

**తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి**



న్యూఢిల్లీ,జూలై23: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్దీప్ ధన్ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ను జారీ చేసింది. ధన్ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది.

# ఆపరేషన్ సిందూర్పై పార్లమెంటులో చర్చకు తేదీ ఖరారు



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఈనెల 29న పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరగనుంది. 16 గంటల సేపు చర్చ జరిపేందుకు పార్లమెంట్ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (ఃంఅ) సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.కీలకమైన 'ఆపరేషన్ సిందూర్' అంశంపై ప్రధానమంత్రి ఉభయసభలు, దేశాన్ని ఉద్దేశించి మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. తన జోక్యంతోనే ఇండియా-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అసలు ఎలాంటి ఒప్పందం జరిగిందని ప్రశ్నిస్తున్నాయి.

**ట్రంప్ 25 సార్లు చెప్పారు: రాహుల్** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని ట్రంప్ ఇప్పటివరకూ 25 సార్లు చెప్పారని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని పార్లమెంటు ప్రాంగణంలో బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దేశ భక్తులమని చెప్పుకుంటున్న వారు సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ప్రధాని దీనిపై కనీసం ఒక్క ప్రకటనా చేయలేదని అన్నారు. 'ఇది తన పనేనని ప్రకటన చేయడానికి ట్రంప్ ఎవరు? ఇది ఆయన పని కాదు. ప్రధాని ఇంతవరకూ స్పందించకపోవడం వాస్తవం' అని పేర్కొన్నారు.

# పార్లమెంట్లో ఆగని విపక్షాల రగడ

**మూడోరోజూ ఉభయసభలు వాయిదా**

న్యూఢిల్లీ,జూలై23: ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

**ఉద్యోగసంఘాలకు మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి**

**ఇటీవలి బదిలీలపై లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్**

అమరావతి,జూలై23:వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు.



మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల పక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సాధారణ పాలనా శా(జిఎడి) గుర్తింపు పొందిన 6 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సాధారణ బదిలీలనుంచి వివిధ స్థాయిల్లో మినహాయింపు పొందారు. కార్మిక చట్టాల పరిధిలో పనిచేసే కొన్ని ట్రేడ్ యూనియన్లు కోర్టు ద్వారా తమ ప్రతినిధులకు మినహాయింపు పొందాయి. వీరికి మినహాయింపు అర్హత లేదని ఒక వాదన ఉంది. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడైయ్యాయి.

# భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ..

**సీఈసీ కీలక ప్రకటన**

న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియ ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకుఓ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర హోంశాఖ నిన్న(మంగళవారం జులై22) గెజిట్ నోటిఫికేషన్ ద్వారా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ రాజీనామా చేసినట్లు ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు గుర్తుచేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం.. ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేశారు సీఈసీ అధికారులు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను "ప్రెసిడెన్షియల్ అండ్ వైస్-ప్రెసిడెన్షియల్ ఎలెక్షన్స్ యాక్ట్, 1952" ప్రకారం రూపొందించిన "ప్రెసిడెన్షియల్ అండ్ వైస్-ప్రెసిడెన్షియల్ ఎలెక్షన్ రూల్స్, 1974'' ద్వారా నిర్వహిస్తామని గుర్తుచేశారు సీఈసీ అధికారులు.ఈ ప్రక్రియను అనుసరిస్తూ.. భారత ఎన్నికల సంఘం ఇప్పటికే 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికల సన్నాహాలను ప్రారంభించిందని తెలిపారు. ఈ సన్నాహక చర్యలు పూర్తయ్యాక, ఎన్నికల షెడ్యూల్ను త్వరలో ప్రకటిస్తామని అన్నారు.



# సంపాదకీయం

గురువారం 24-07-2025

## ఇక డాలర్ టైమ్ అయిపోయిందా

బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కూటమి కూడా తొందర్లోనే అంతమవుతుందని ట్రంప్ అన్నారు.బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాయని, అందుకే తాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో తెలిపారు.అయితే, ఈ సందర్భంగా ట్రంప్ ఏ దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదుబ్రిక్స్ కూటమిలో కీలక దేశాలైన భారత్, రష్యా, చైనా తమ మధ్య త్రైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు కూడా బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు.భారత్, చైనా మధ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టేందుకు రష్యా ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం చైనా దీనికి సానుకూలంగా స్పందిస్తోంది.చైనా, రష్యా, భారత్ మధ్య త్రైపాక్షిక సంబంధాలు కేవలం మూడు దేశాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని, అభివృద్ధిని అందించేందుకు సాయం చేస్తుందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ చెప్పారు.త్రైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి రష్యా, భారత్‌లతో చర్చలు జరిపేందుకు చైనా సిద్ధంగా ఉందని లిన్ అన్నారు.రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించేందుకు భారత్, చైనాతో రష్యా చర్చలు జరుపుతోందని అంతకుముందు ఆ దేశ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఆండ్రీ రుడెంకో చెప్పారు.బ్రిక్స్ విషయం ప్రస్తావించిన ట్రంప్.. " బ్రిక్స్ అని పిలిచే ఒక చిన్న గ్రూప్ త్వరలోనే అంతం కాబోతుంది. డాలర్‌ను, డాలర్ ఆధిపత్యాన్ని, ప్రమాణాలను ఇది చేజిక్కించుకునేందుకు చూసింది" అన్నారు."బ్రిక్స్ గ్రూప్‌లోని అన్ని దేశాలపై మేం 10 శాతం సుంకాలను విధించనున్నామని చెప్పాను. ఆ తర్వాత రోజే వారు సమావేశం నిర్వహించారు. కానీ, ఎవరూ హాజరుకాలేదు" అని ట్రంప్ వెటకారంగా అన్నారు.ఆ తర్వాత ట్రంప్ మరోసారి డాలర్‌ను బలోపేతం చేయాలని, ప్రపంచ కరెన్సీగా దాన్ని ఉంచాలని నొక్కి చెప్పారు."మేం డాలర్‌ను పడిపోనీయం. ప్రపంచ కరెన్సీగా డాలర్ తన హోదాను కోల్పోతే, అది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన మాదిరే అవుతుంది" అని తెలిపారు.'బ్రిక్స్ దేశాల కూటమి గురించి విన్నప్పుడు, నేను వారిపై కఠిన వైఖరిని అనుసరించాను. ఒకవేళ ఈ దేశాలు ఏకమైతే, త్వరలోనే ఈ గ్రూప్ అంతమవుతుంది" అని అన్నారు.ఈ ఏడాది జులై 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో బ్రిక్స్ 17వ సదస్సు జరిగింది. ఈ సదస్సు తర్వాత కూడా అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.'బ్రిక్స్‌కు చెందిన ఏ దేశమైనా అమెరికా వ్యతిరేక విధానాలతో ఉంటే అదనంగా 10 శాతం సుంకాలను ఎదుర్కోవాలి. ఈ సుంకాల విధింపులో ఎలాంటి మినహాయింపు ఇవ్వం" అని జులై 7న ఒక సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ రాశారు.ప్రపంచ పాలనను మెరుగుపర్చడం', 'అంతర్జాతీయ సుస్థిరత'పై బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లో చర్చించారు. దీంతో పాటు ఏకపక్ష సుంకాలు, సుంకాలు లేకపోవడంపైనా చర్చ జరిగింది.ఈ డిక్లరేషన్ మేనిఫెస్టోలో అమెరికా పేరును ప్రస్తావించలేదు.వాణిజ్య విధానాలను వక్రీకరించి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలను ఉల్లంఘించే ఏకపక్ష సుంకాలు, నాన్-టారిఫ్ చర్యల వినియోగంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయని రియో డిక్లరేషన్ పేర్కొంది.ఏకపక్ష బలవంతపు చర్యలు విధించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని ఈ డిక్లరేషన్‌లో బ్రిక్స్ దేశాలు పేర్కొన్నాయి.ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు వంటివి ప్రపంచంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని తెలిపాయి.ఈ బ్రిక్స్ సదస్సులో డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సమర్థిస్తూ, బహుళ పక్ష వాణిజ్య విధానం గురించి చర్చించినట్లు తెలిపింది.2020లో భారత్, చైనా దేశాలకు చెందిన సైనికుల మధ్య ఘర్షణ నెలకొనడంతో, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత ఆర్ఐసీ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు.ఆర్ఐసీ ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించడాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని జులై 17న భారత మీడియాలో కథనాలు వచ్చాయి. మూడు దేశాలకు అనువైన విధానంలోనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని ఆ కథనాలు పేర్కొన్నాయి.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పాల్గొనేందుకు ఐదేళ్లలో తొలిసారి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాకు వెళ్లిన సందర్భంగా.. ఆర్ఐసీ ఫార్మాట్‌పై చర్చలు జరిగాయి.ఏకపక్షం, రక్షణవాదం, అధికార రాజకీయం, బెదిరింపులు ప్రపంచానికి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి" అని జులై 14న జైశంకర్‌తో భేటీ అయిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ లీ చెప్పారు.అందుకే, కదానికొకటి సాయపడుతూ విజయం సాధించే మార్గాలను అన్వేషించాలని అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అతిపెద్ద దేశాలు భారత్, చైనాలు.ఈ రెండు దేశాలు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించే అదనపు సుంకాల ముప్పు ముంగిట ఉన్నాయి. సుంకాలు విధిస్తామని 50 రోజుల్లో యుక్రెయిన్‌తో యుద్ధం ముగించేలా ఒప్పందానికి రావడానికి రష్యాపై ఒత్తిడి తీసుకు రానుంది అమెరికా.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణించాయని చైనా నిపుణులు అంటున్నారు.చైనీస్ న్యూస్ అవుట్‌లెట్ గ్వాంచాలో జులై 13న రాసిన కథనంలో.. అమెరికా, భారత్ మధ్య కొనసాగుతోన్న వాణిజ్య సంక్షోభాన్ని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఝి చావో ప్రస్తావించారు.భారత్‌ను కట్టడి చేసేందుకు పాకిస్తాన్‌ను వాడుకోవడం, రెండు దేశాల మధ్య బలవంతంగా సయోధ్యను కుదర్చడం వంటి వ్యూహాన్ని అమెరికా అవలంభించిందని ఆయన అన్నారు.

# తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు

వరంగల్, జూలై 23, ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్యమైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ - యశ్వంత్ పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య



స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ - జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్- యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ - అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.

రైల్వే శాఖను తెలంగాణ కోరుతున్న రైల్వే ప్రాజెక్టులు ఇవే

అయితే, మరిన్ని రైల్వే ప్రాజెక్టులు కావాలని తెలంగాణ రాష్ట్రం కేంద్ర రైల్వే శాఖ ముందు కొన్ని ప్రతిపాదనలు ఉంచింది. ఇటీవలే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ కొత్త ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆయనకు అందజేశారు. తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాలను కలిపే రైల్వే లైన్లను ప్రాధాన్యతగా భావించి మంజూరు చేయాలని కోరారు. ఆ ప్రతిపాదనలు ఇవే:

వికారాబాద్-కృష్ణా (122 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,677 కోట్లు.కల్వకుర్తి-మాచర్ల (100 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,000 కోట్లు.

డోర్నకల్-గద్వాల (296 కి.మీ): అంచనా వ్యయం రూ. 6,512 కోట్లు.

డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,184 కోట్లు.

రైల్వే కార్యకలాపాలను మెరుగుపరచడానికి కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేస్తోంది. దీని వల్ల తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయాన్ని ఇటీవలే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం గమనార్హం. దీంతో పాటు, హైదరాబాద్ డ్రై పోర్ట్ - బందర్ పోర్ట్ రైల్ కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కార్ కోరుతోంది. దీని వల్ల తెలంగాణ నుంచి ఎగుమతులు పెంచడంలో కీలకమని చెబుతోంది. ఇలా తెలంగాణలో నిర్మాణం పూర్తవనున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి అన్నీ పూర్తయితే తెలంగాణ రైల్వే ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉందని రవాణా రంగ, ఆర్థిక నిపుణుల భావన. రైల్వే కనెక్టివిటీ పెంచడం, రైల్వే కర్మాగారాల ఏర్పాటు, పోర్టు కనెక్టివిటీ, రైల్వే మౌలిక సదుపాయాల కల్పన కారణంగా తెలంగాణ రైల్వే నెట్ వర్క్ దేశంలో గుర్తించే స్థాయిలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సిటీలో 190 చార్జింగ్ స్టేషన్లు

హైదరాబాద్, జూలై 23, ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. పెరుగుతున్న పెట్రోల్ బాదుడు నుంచి ఉపశమనం పొందేందుకు నిర్వహణ ఖర్చు తగ్గించుకునేందుకు చాలా మంది ఈవీలను కొంటున్నారు. దీని వల్ల కాలుష్యం కూడా తగ్గుతోంది. వీటికి కొందరు ఇంటి వద్దే ఛార్జింగ్ పెట్టుకుంటున్నారు. మరికొందరు ఛార్జింగ్ స్టేషన్‌లను ఆశ్రయిస్తున్నారు. అలాంటి వారి కోసం 24 గంటల పాటు తెరచి ఉంచే ఛార్జింగ్ స్టేషన్‌ల వివరాలు ఇక్కడ చూడవచ్చు. హైదరాబాద్ వ్యాప్తంగా దాదాపు 190 వరకు ఛార్జింగ్ స్టేషన్‌లు ఉన్నాయి వాటిలో అన్నీ24 గంటలపాటు తెరిచిఉంచడం లేదు. చాలా ఛార్జింగ్ స్టేషన్‌లను రాత్రి పది గంటల తర్వాత క్లోజ్ చేస్తున్నారు. కొన్నింటిని మాత్రమే 24చీ7 ఓపెన్ చేసి ఉంచుతున్నారు. వాటి వివరాలను ఇక్కడ మీకు ఇస్తున్నాం. ఇక్కడ కేవలం ఛార్జింగ్ స్టేషన్‌ల పేర్లు మాత్రమే కాకుండా అక్కడకు చేరుకునే గూగుల్ మ్యాప్, ఫోన్ నెంబర్‌ను కూడా ఇస్తున్నాం.

రాఅఒ - సాయి లీలా యాస్, కుందన్‌పల్లి ఛార్జింగ్ స్టేషన్
రాఎ నెం. 301, కుందన్‌పల్లి, రామగుండం
9246419559
అూఅ - జోనల్ ఆఫీస్ కార్పొరేషన్ ఛార్జింగ్ స్టేషన్
జోనల్ ఆఫీస్ కార్పొరేషన్ కాలనీకి ఎదురుగా
9445477683
జూల్ పాయింట్ - హైటెక్ ఛార్జింగ్ స్టేషన్
రైల్వే స్టేషన్, ఇజ్జత్‌నగర్
లింగాల బాబయ్య ఛార్జింగ్ స్టేషన్ ప్రైవేట్ ఛార్జర్
గౌడ్ టవర్, డి.నెం. 11-8-99, నరసింహపురి కాలనీ, కొత్తపేట
ఫోర్టమ్ - హస్తినాపురం ఛార్జింగ్ స్టేషన్
8ఊఊ3+చి56, పద్మావతి నగర్, లక్ష్మీ నరసింహ పురం కాలనీ, హస్తినాపురం
9650992422
టాటా పవర్ - రంగా ఏజెన్సీస్, ఛార్జింగ్ స్టేషన్
సై నెం. 784/1ః, కావలి
ఫోర్టమ్ - కృష్ణ నగర్ ఛార్జింగ్ స్టేషన్
ం-91, కృష్ణ నగర్ మెయిన్ రోడ్, లక్ష్మీ నరసింహ నగర్, కృష్ణ నగర్, యూసుఫ్‌గూడ
9650992422 - అత్తాపూర్ ఛార్జింగ్ స్టేషన్
అత్తాపూర్, అత్తాపూర్, రంగారెడ్డి
ఛార్జర్ - ఫే బైక్స్ ఊజఆ ఛార్జింగ్ స్టేషన్
జయ పూరి కాలనీ, నాగోల్, అజయ్ నగర్, నాగోల్
7829330410 16 ంఎజూ
టాటా పవర్ - మియాపూర్ కల్వరి చర్చి ఛార్జింగ్ స్టేషన్
ఎఆఖశ్రీ ఎంప్లాయీస్ కాలనీ, హఫీజ్‌పేట్
స్టాటిక్ - ఒః స్టేడియం ఇఎ ఛార్జింగ్ స్టేషన్
11-1-821, న్యూ బోయిగూడ రోడ్, సీతారాంబాగ్, షరం బాగ్, మల్లేపల్లి, తెలంగాణ అసెంబ్లీ ఎదురుగా
8070743743
భారత్ ంఅ001, భారత్ ఆఅ-001 గూగుల్ అడ్రస్ లింక్ ఇదే
స్టాటిక్ - ఫీవర్ హాస్పిటల్ సబ్‌స్టేషన్ ఇఎ ఛార్జింగ్ స్టేషన్
ఫీవర్ హాస్పిటల్ 132 ఐల సబ్‌స్టేషన్,
3/4/597/3, నల్లకుంట మెయిన్ రోడ్,
ంఖ హౌసింగ్ బోర్డు, రత్న నగర్, కాచిగూడ 8070743743
స్టాటిక్ - మదర్ థెరిసా విగ్రహం ఛార్జింగ్ స్టేషన్
సికింద్రాబాద్‌లోని కీస్ హై స్కూల్ దగ్గర, రెజిమెంటల్ బజార్, శివాజీ నగర్
8070743743
స్టాటిక్ - ఎస్మాయా బజార్ ఛార్జింగ్ స్టేషన్
చాదర్‌ఘాట్ వంతెన దగ్గర, ఏసామియా బజార్
8070743743
స్టాటిక్ - అంబర్‌పేట్ పోలీస్ లైన్ ఛార్జింగ్ స్టేషన్
మూసారంబాగ్ రోడ్, పోలీస్ క్వార్టర్స్, గంగా నగర్, అంబర్‌పేట్
8070743743

## గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

**- ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు**

**- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి**


ములుగు :ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరుద ఉధృతిని బుధవారం పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు.జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు.రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ, కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు.మంత్రి సీతక్క వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా జీతాల్లేని టీచర్స్

నల్గొండ, జూలై 23,వారంతా చిరుద్యోగులే. నెలంతా పనిచేస్తే వారికొచ్చే జీతం రూ.15 వేల నుంచి రూ.19,500 వరకే. ఈ కాస్తంతా జీతం కూ డా అందక ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రం లోని మోడల్ స్కూళ్లలో నెలకొంది. గత నాలుగు నెలలుగా వారికి జీతాలు అందడంలేదు. మరో పది రోజులు గడిస్తే జూలై నెల కూడా పూర్తవుంతోంది.కానీ ఇంతవరకు వారికి జీతాలు అందని పరిస్థితి. నెలంతా ప నిచేస్తే ఇవ్వాల్సిన వేతనాలను సమయానికి అందించకపోవడంతో మోడల్ స్కూళ్లలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి నెలా జీతాలు ఆలస్యమవుతుండటం తో కుటుంబాలు గడవలేని పరిస్థితి అని ఉ ద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఈవిధంగా నెలల తరబడిగా వేతనా లు విడుదల చేయకపోవడం సరైంది కాదని నిలదీస్తున్నారు. ఒకవైపు చాలీచాలని వేతనాలు, దీనికితోడూ ఆలస్యంగా ఇస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అసలే నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైంది. పిల్లలకు పుస్త కాలు, యూనిఫామ్ కొనాలన్న తమ వద్ద డబ్బులు ఉండడంలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లు ఉన్నా యి. ఒక్కో స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పనిచేస్తున్నారు. వీరందరికీ గత మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెల వేతనాలు అందాల్సి ఉంది. ఇవి ఇంతవరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. జూలై నెల గడుస్తోంది. ఇం కో వారం, పది రోజులైతే ఐదు నెలల వేతనాలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుంది.ఒకట్రెండు నెలలు వేతనాలు ఆలస్యమైతే సర్దుకోవచ్చు కానీ నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. జీతాలు ఎప్పుడొస్తాయో తెలియకపోవడం తో ఉద్యోగులు ఇంటి అద్దె, నెలవారి ఖర్చు లు, ఈఎంఐలు, ఇతర చెల్లింపుల విషయం లో ఇబ్బందులు పడుతున్నారు. పెనాల్టీలతో చెల్లింపులు చేస్తున్నట్లు వాపోతున్నారు.కుటుంబాలు కూడా గడచే పరిస్థితిలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నేహి తులు, తెలిసిన వాళ్ల దగ్గర అప్పు చేసి కు టుంబాలను పోషించుకుంటున్నారు. ఇదేదో ఒక నెల, రెండు నెలలు కాదు. ప్రతిసారి ఆలస్యంగానే అందుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. నేడు, రేపు అంటూ ఎప్పుడు వేతనాలు వస్తాయోనని ఎదురుచూడాల్సిన పరిస్థి నెలకొందంటున్నారు. ఇంటి నుంచి స్కూళ్లకు వెళ్లేందుకు కనీసం బైక్ పెట్రోల్‌కు డబ్బులు కూడా ఉండడం లేదని ఓ ఉద్యోగి వాపోయాడు.జీతాలు అందక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారు. వచ్చేదే అరకొర జీతం. దీనికి నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. జీతాల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం ఉండడంలేదని మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వాపోతున్నారు. వీరి వేతనాలకు సంబంధించిన బిల్లులు ఇప్పటికే స్టేట్ ఆఫీస్‌కు చేరాయి.ఇక్కడి నుంచి అధికారులు సైతం ఆర్థికశాఖకు పంపించారు. పంపించి రోజులు గడుస్తున్నా బిల్లుల విడుదలకు ఇంకా క్లియరెన్స్ రావడంలేదు. బడ్జె ట్ లేదని అధికారులు సమాధానం చెబుతున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. అప్రూ వల్ కాగానే జమ చేస్తామని అంటున్నారు.

# నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుర్రం జాషువా

-నేడు ఆయన వర్ధంతి




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఒక అంటరాని వాడు,పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే,క్రైస్తవుడైవుండి హిందూ నాటకాలు రాసి హిందూమతప్రచారానికి తోడ్పడుతున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైన జాషువా 1895 సెప్టెంబరు 28 న, గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.తండ్రి వీరయ్యది యాదవ కులం,తల్లి లింగమ్మ క్రైస్తవ మతస్థురాలు.ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత పోటు. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని,అవహేళనల్ని,ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుంచేతిరగబడే తత్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగచిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం,ఇలా లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రారంభించారు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే,మరికొందరు జాషువాను కులంపేరుతో తీవ్రంగా అవమానించారు.జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కవిత్వం విని ఆనందించిన వారు, కరతాళ ధ్వనులతో తమ హర్షాన్నిప్రకటించిన వారు, అతని కులం తెలుసుకొని అవమానించారని, జాషువా ఆవేదన పడినా,నిరుత్సాహంతో క్రుంగిపోక "కళకు కులమతాలున్నాయా?" అని ప్రశ్నిసస్తూ, వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు."విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటారు.'భారతవీరుడు'అనేపద్యకావ్యాన్ని,'రుక్మిణీకళ్యాణం'అనేనాటకాన్ని,ఇక..ఫిరదౌసి,గబ్బిలం, నేతాజీ, బాపూజీ,,క్రీస్తు చరిత్ర,ముంతాజ్ మహల్(ఈ కావ్యాన్ని తాను అమితంగా ప్రేమించిన తన తల్లికి అంకితం ఇచ్చారు),శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు ఎన్నో రాసారు. మరెన్నో కవితా ఖండికలు అలనాటి ప్రముఖ సాహిత్య మానపత్రిక 'భారతి 'లో వెలువరించారు.కవితావిశారద,కవికోకిల,కవిదిగ్గజ,నవయుగ కవిచక్రవర్తి,మధుర శ్రీనాథ లాంటి బిరుదులను సాహితీ ప్రియులు ప్రదానం చేస్తే,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, అవార్డులతో సత్కరించాయి.వీటన్నిటికీ మకుటాయమానంగా భారత ప్రభుత్వం 'పద్మభూషణ్ 'అవార్డుతో విశిష్ట పురస్కారాన్ని అందజేసింది."రాజు మరణించె, నొక తార రాలిపోయెకవియు మరణించె ,నొక తార గగనమెక్కెరాజు జీవించే ఱాతి విగ్రహములందుసుకవి జీవించె ప్రజల నాలుకల యందు"అన్న జాషువా, ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగుజాతికి అందించిన జాషువా , 1971 జులై 24 న గుంటూరులో కీర్తిశేషులయ్యారు.

# మల్లారెడ్డి అదిరిపోయే స్కెచ్

హైదరాబాద్, జూలై 23,తెలంగాణ పాలిటిక్స్ లో మల్లారెడ్డి ప్రత్యేక స్టయిల్. విద్యాసంస్థల అధిపతిగా ఆయన కోట్లు సంపాదించినా లభించని తృప్తి రాజకీయాల్లో కేవలం పదేళ్లలోనే రుచి చూశారు. పాల వ్యాపారం నుంచి ప్రారంభమైన మల్లారెడ్డి జీవితం కోటీశ్వరుడిగా మారడానికి విద్యాసంస్థలే కారణం. ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ మల్లారెడ్డి రాజకీయాల్లోనూ అడుగులు వేస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యుడిగా మల్కాజ్ గిరి నుంచి పోటీ చేసి విజయం సాధించిన మల్లారెడ్డి తర్వాత రూటు మార్చి బీఆర్ఎస్ లో చేరారు. తర్వాత 2018 ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలిచిన కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రి కూడా అయి ఆయన కలను నెరవేర్చుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. విద్యాసంస్థలు ఆక్రమిత స్థలంలో నిర్మించారని కొన్ని కూల్చివేతలు జరిగాయి. దీంతో బీఆర్ఎస్ లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆదాయపు పన్ను శాఖ దాడులు కూడా జరిగాయి. దీంతో మల్లారెడ్డి తొలినాళ్లలో మాస్ మల్లన్నగా ఉన్నా.. తర్వాత కొంత నెమ్మదించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మంచిగా ఉంటూ తన వ్యాపారాలను, విద్యాసంస్థలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సవాళ్లు చేసిన మల్లన్న తర్వాత చల్లబడి ఇప్పుడు తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అసలు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానంటూ మదనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి మల్లన్న రాజకీయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి పెద్ద స్కెచ్ వేసినట్లు తెలిసింది. తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఉన్నాడు. తన అల్లుడు మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నాడు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే తన కోడలిని బీజేపీలోకి పంపేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కనిపించడం



రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రి బండి సంజయ్ తో భేటీ వెనక మతలబు ఏంటన్న చర్చ జరుగుతుంది. బీజేపీలో ఉంటే కొంత సేఫ్ అని భావించి ప్రీతిరెడ్డిని బీజేపీలో చేర్పించే ప్రయత్నించేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినపడుతుంది. ఆదాయపు పన్ను దాడుల నుంచి కాకుండా తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే కోడలిని బీజేపీలోకి పంపే ప్రయత్నాన్ని మల్లన్న చేస్తున్నారన్న టాక్ వినపడుతుంది. కొన్ని ఫ్లెక్సీలు కూడా ఇందుకు కారణమవుతున్నాయి. మరొక వాదన కూడా వినపడుతుంది. బండి సంజయ్ కు, ఈటల రాజేందర్ కు పొసగకపోతుండటంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నుంచి వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడానికి మల్లారెడ్డి ఇలా ప్లాన్ చేశారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. సొంత పార్టీలో ఉన్న తమ ప్రత్యర్థికి చెక్ పెట్టడానికి అన్ని రకాల వ్యూహాలు పన్నుతారు.

# అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్

-నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్,మంథని )

మానవ జాతి వికాసానికి సృష్టి అందించిన వరప్రసాదమే సర్ ఆర్ధ్ కాటన్. మద్రాసు రాష్ట్రంలో వారు అమలు చేసిన నీటి పారుదల పనులు అద్వితీయమైన విజయాలు సాధించాయి. సర్ ఆర్థర్ కాటన్ దూరదృష్టి, సునిశిత మేధాశక్తి అమోఘం, అద్వితీయం. దక్షిణ భారతావనిలో ఎన్నో నీటి పారుదల రూపకల్పన చేసిన అన్న దాత.. సర్ ఆర్థర్ కాటన్ ను ప్రభుత్వం సముచితంగా అనేక బిరుదులతో సన్మానించింది.1803 మే 15వ తేది కాటన్ జన్మించారు. కుటుంబంలో అందరికంటే తల్లి వ్యక్తిత్వ ప్రభావం ఆయనపై పడింది. కాటన్ చిన్నతనం నుంచి మనో వికాసానికి సాహసానికి, ధైర్యానికి, దీక్షకు మారుపేరు. తల్లి ఇచ్చిన శిక్షణ కాటన్ కి ఎంతో ఉపకరించింది. 15 ఏళ్ళ ప్రాయంలో ఇండియాకు వెళ్ళడానికి స్కాలర్ షిప్ పొందారు. 1819 లో ఆర్థర్ కాటన్ జాగ్రత్తగా చదువుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి అది స్కాంబి లో చక్కగా విద్యనభ్యసించి ఏ పరీక్షకు హాజరు కాకుండానే రాయల్ ఇంజనీర్ సర్టిఫికేట్ ఆధారంగా ఉద్యోగం సంపాదించారు. 1821 లో 18 సంవత్సరాల ప్రాయంలో ఇండియాలో ఉద్యోగంలో నియమింపబడ్డారు. 1822 సంవత్సరం లో అనేక జిల్లాల్లోని చెరువు మరమత్తు పనులను పర్యవేక్షించే పనిని అప్పగించారు. 1824 సంవత్సరం వరకు ఈవిధంగా పనిచేసి మద్రాసు దక్షిణాన కొన్ని మైళ్ళ దూరంతో వున్న మిలిటరీ స్థావరమైన ధామస్ మౌంట్ దగ్గర భవనాలు నిర్మించడానికి నియమించబడిరి. ఎనిమిదేళ్ళ సర్వీసు అయిన తర్వాత కెప్టెన్ ర్యాంక్ కు ఎదగారు. ఆయల కృషి వల్ల తంజావూరు జిల్లాలోని అనే నిర్మాణపు పనులు పూర్తి అయి రాష్టంతో సంపన్న జిల్లా గా మారింది.1828 - 29 సంవత్సరాలలో అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశారు. తరువాత అనారోగ్య కారణాలవల్ల ఇంగ్లాండు తిరిగి వెళ్ళనలసి వచ్చింది. 1832 లో తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు. శక్తికి మించిన శ్రమ చేయడం వల్ల తరచు అనారోగ్యానికి గురయ్యేవారు. ఈసారి ఆస్ట్రేలియాకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ వుండగా ఒక ధనవంతుని కుమార్తె ఎలిజబెత్ ని ప్రేమించి వివాహమాడారి. 1841 సంవత్సరం లో అక్టోబరు 10వ తేదీన వీరి



వివాహం జరిగింది. తరువాత తిరిగి టాస్మోనియా వెళ్ళారు. ఆ సమయంలో రాజమండ్రి జిల్లా పరిస్తితి అధ్వాహ్నంగా ఉండేది. గోదావరి తో పారే నీటిని వినియోగించి ఆ భూములను సస్యశ్యామలం చేయటం జరిగింది. అప్పటినుంచీ రాజమండ్రి జిల్లా గోదావరి జిల్లా గా పేరు గాంచింది. గోదావరి నదిపై 12 లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే ఒక ఆనకట్ట నిర్మించబడింది. ఈ ఆనకట నిర్మాణం ద్వారా ఆయన కన్న కలలు నిజమయ్యాయి. కాల్వలు తరువాత కాల్వలు, పిల్లకాత్వతు, పంట కాల్వలు త్రవ్వడం జరిగింది. 1841 నుండి 45 ఏండ్లు నీటి పారుదల పథకాల అమలుకై ఆయన నిర్విరామ కృషి చేశారు. 1881లో ప్రచురించిన "వీలున్నచోట నీటి పారుదలకు కాల్వలను ఏర్పాటు చేయాలి. వర్షపు నీరు, బావి నీరు, ఇతర విధానాల ద్వారా లభించే నీటి కన్నా భూమిని సారవంతం చేసే ఎరువు గల్గిన నీటుని పొలాలలకు కాల్వుల దారా పారించవచ్చును. "ఒక చోటినుండి ఇంకొక చోటికి ఉత్పత్తులను కారు చౌక ఎగుమతి చేయడానికి నీటి కంటే మరొక ఉత్తమ సాధనం లేదు. ఆ కారణంగా నీటి పారుదల కాల్వలను స్టీమ్ బోట్ లు తిరగడానికి వాలుగా నౌకాయాన సౌకర్యాలు కల్పించారు. ధవళేశ్వరం ఆలకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్ చూపిన ప్రతి భాపాటవాలు నేటికి మరువలేనివి. ఈ బ్యారేజి నిర్మాణం వల్ల గోదావరి డెల్టాలో 13,75,000 టన్నులు, ధాన్యము, 16,38,000 చెరుకు, 34,000 టన్నుల పప్పు ధాన్యము, చిరుధాన్యాలు ఉత్పత్తి ఆవుతున్నాయి. ఈ వ్యారేజి నిఢిని 3.6. కి.మీ. దేశంతో కెల్ల అతి పెద్దదైల ధవళేశ్వరం బ్యారేజి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిగా పిలువ బడుతున్నది. ఇండియాలో పబ్లిక్ వర్క్స్ అనే పుస్తకాన్ని కూడా ఆయన రాసారు. మానవ జాతి మహోదయానికి ఇంజనీరుగా రచయితగా ఆలోచలా పరులుగా శ్రీ కాటన్ చేసిన కృషి చిరస్మరణీయమైంది. ఆయన పేదరిక నిర్మూలనకు కరువు నివారణకు అనేక నీటి పథకాలు అమలు చేసి చరిత్ర ప్రసిద్ధుడైయాడు. ఎన్ని పనులు చేసినా ఆయన సామాన్యుడే. ధర్మాన్ని నిర్వర్తించాడు. అభివృద్ధే ఆయన ఆదర్శం. అందుకే ఆయనను అన్నదాతగా పిలిచేవారు. ప్రజల హృదయాలలో శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకొని 1899 జులై 24వ తేది పరమపదించారు.

# కమలంలో కల్లోలమేనా...

హైదరాబాద్, జూలై 23, దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీల లో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారుఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్కులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో కనిపించలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది.

# దోచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు

నిజామాబాద్, జూలై 23, మాన్యులనే అస్త్రంగా చేసుకొని కొందరు, కొన్ని ప్రైవేటు ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నారు. గ్రామాల్లోకి వచ్చి రుణా లు ఇస్తామంటూ తిరుగుతున్నారు. పెంకు టిల్లు, రేకుల షెడ్డు ఉన్నా రుణాలు ఇస్తామంటూ నమ్మ బలుకుతున్నారు. రుణాలు తీసుకున్న తర్వాత పిడిస్తున్నారు. సక్రమంగా నెలసరి కిస్తీలు చెల్లించని వారి పై బెదిరింపు లకు పాల్పడుతున్నారు.పెంకుటిల్లు మీద సుమారు 3 నుంచి 4 లక్షల వరకు, రేకుల ఇంటికి 3 లక్షలు, స్లాబ్ ఉన్న ఇంటికి 8 లక్షల వరకు రుణాలు ఇస్తామంటూ గృహా లపై రుణాలు ఇచ్చే వారు తిరుగుతున్నారు. రుణాలు తీసుకునేంత వరకూ సులభమైన పద్ధతి అంటూ అక్కడే లాగిన్ పూర్తి చేసి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారు. అయితే నెలనెలా తిరిగి చెల్లించే కిస్తీ డబ్బుల సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు.రుణం పొందే వరకు మాయ మాటలతో మభ్యపెడుతున్నారు. ఒకసారి రుణం మంజూరు అయిందంటే తిరిగి నెల నెలా చెల్లించాల్సిన డబ్బులకు రెండింతలు వసూలు చేస్తున్నారు. అయితే ఒక నెల కిస్తీ చెల్లించకపోయినా ససేమిరా అంటూ మొండిగా ఇళ్లలోకి చొరబడినంత పని చేస్తున్నారు. రుణం ఇచ్చే సమయంలో తక్కువ వడ్డీనే అంటూ చెప్పి రుణం పొందిన తరువాత ఎక్కువ మొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ సామాన్య, మద్యతరగతి వారి రక్తాన్ని పిండేసిన విధంగా వ్యవహరి స్తున్నారు. దీంతో సామాన్యులు మధ్య తరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోతు న్నారు.పరువు పోతుందని ఫైనాన్స్ వేధింపుల వల్ల ప్రాణా లు కోల్పోతున్న సంఘటనలు కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అయినా ఫైనాన్స్ వల్ల ఆగడాలు ఆగలేకపోతున్నాయి. అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. దీంతో ఫైనాన్సు వారు రెచ్చిపోతున్నారు. నెల నెల మామూలు ఇచ్చి ఆగడాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కామారెడ్డి జిల్లా కేంద్రం లో అనేకమైన ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు నెలకొల్పారు. పేదొళ్ల డబ్బుల అవసరాన్ని ఆసరగా చేసుకొని వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు బాధితులు పేర్కొంటున్నారు. కామారెడ్డి చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నాయి. దీంతో ఎక్కడ అప్పు పుట్టే పరిస్థితి లేకపోవడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేటు సంస్థలను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించి సదరు బాధితుల నుంచి పెద్ద మొత్తంలో వడ్డీని వసూలు చేసేలా పంజా విసురుతున్నారు. ఒక్క నెల చెల్లించకపోయినా బెదిరింపులకు గురి చేస్తున్నారు. అలాగే ఇంటి తాళాలు వేసి జప్తు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే రుణం ఇచ్చే సమయంలో ఇవేమి చెప్పకుండా సంతకాలు పెట్టించుకుంటు న్నారు.

# ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్..

కరీంనగర్, జూలై 23, కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శకతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కరీంనగర్ నగరపాలిక, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలికలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే పలు రహదారులు వెళ్తాయి. గతంలో ప్రభుత్వం ఈ గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు. కొంతకాలంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నప్పటికీ, ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడం లేదు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేసి, నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సూర్యాపేట ,సూర్యాపేట జిల్లా తునీగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పాల్గొన్నారు. సంపత్ కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కొక్క పదవికి ఇచ్చిన ప్రజెంటేషన్ కాగితాలు చూస్తుంటే ఆశావాహులు అనేకమంది ఉన్నారని, తుంగతుర్తి లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉన్నదని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 100 కి 100% స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని నమ్మకం విశ్వాసం ఉందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు.

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్స్...

విజయవాడ, జూలై 23,జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారు. ఆయన ఇక రాజకీయాల్లో పూర్తి కాలం కొనసాగేందుకే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అందుకే నిన్న హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో గాని, మీడియా సమావేశంలో కాని ఇకపై తాను సినిమాలు చేయకపోవచ్చని చెప్పారు. పవన్ ఫ్యాన్స్ కు నిజంగా నిరాశ పర్చే వార్తే. ఎందుకంటే అతి తక్కువ సినిమాలు చేసి ఎక్కువ అభిమానులను సంపాదించుకున్న పవన్ కల్యాణ్ కు నిజజీవితంలో సినిమాలపై ఆసక్తి లేదు. ఆయన ఎక్కువ కాలం ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకుని జనసేన పార్టీ 2014లో ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల్లో దారుణ ఓటమికి గురి కావడంతో ఆయన మనసును మళ్లించుకోవడానికి కొంత కాలం సినిమాల వైపు మళ్లించారు. 2019 ఎన్నికల ఫలితాల వెంటనే... 2019 ఎన్నికలు జరిగిన తర్వాత వెనువెంటనే రాజకీయాల్లో తన పరిస్థితి ఏంటో పవన్ కల్యాణ్ తాను తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోనూ కమల్ హాసన్ వంటి స్టార్లు రాజకీయాల్లో రాణించలేకపోవడం, రాజకీయాల్లోకి వచ్చేందుకు అన్నీ సిద్ధం చేసుకుని వెనక్కు తగ్గిన రజనీకాంత్ ను చూసిన తర్వాత పవన్ కల్యాణ్ ఆలోచనల్లో మార్పు వచ్చిందని చెబుతున్నారు. తాను కీలక పదవిలో లేకపోయినా ఏపీ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషించాలన్న భావనతో ఆయన 2019 ఎన్నికల తర్వాత ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో జత కట్టారు. అయితే ఏపీలో బీజేపీకి పెద్దగా ఓటు బ్యాంకు లేకపోవడంతో ఆయన టీడీపీతో సన్నిహితంగా మెలగాలని కోరుకున్నారు. జగన్ ను ఓడించాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్నా పార్టీ మద్దతు అవసరం. ఓటు బ్యాంకు లేకపోయినా ఎలక్షనీరింగ్ చేయాలంటే బీజేపీ సహకారం అవసరమవుతుందని గ్రహించారు. ఇక టీడీపీ విషయానికి వస్తే క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న పార్టీ, ఓటు బ్యాంకు భారీగా కలిగిన పార్టీగా, యాభై వసంతాల చరిత్ర కలిగిన పార్టీగా దానిని కూడా కూటమిలో కలుపుకుంటే జగన్ ను కొట్టేయవచ్చన్న నమ్మకంతోనే కూటమిని ఏర్పాటు చేసి సక్సెస్ అయ్యారు. ఇక రానున్న కాలంలోనూ కూటమికి తిరుగులేదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. తాను ముఖ్యమంత్రిగా కాకపోయినా సరే.. చంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో కీలకంగా మారాలన్నది మాత్రం పవన్ ఆలోచనగా ఉంది. అందుకే పవన్ కల్యాణ్ కూటమిని సజావుగా వచ్చే ఎన్నికల వరకూ మనస్పర్థలు తలెత్తకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక సినిమాలకు స్వస్తి చెప్పి ఫుల్ టైం రాజకీయాల్లోనే ఉంటారట.




మళ్లీ చేయాలంటున్న ఫ్యాన్స్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ దాదాపుగా అన్ని ప్రాంతాల్లో మొదలయ్యాయి. ప్రీమియర్ షోస్ బుకింగ్స్ కూడా ఒక్క నైజాం ప్రాంతం లో తప్ప అన్ని ప్రాంతాల్లో బుకింగ్స్ ని మొదలు పెడుతున్నారు. మూడేళ్ళ తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న చిత్రం, అది కూడా డైరెక్ట్ సినిమా, అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఆయన్ని వెండితెర పై చూడాలని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే ఎన్నడూ లేని విధంగా పవన్ కళ్యాణ్ ఈ సినిమా ప్రొమోషన్స్ లో చాలా చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈరోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు నాన్ స్టాప్ గా అన్ని నేషనల్ మీడియా చానెల్స్ కి ఆయన ఇంటర్వ్యూస్ ఇచ్చాడు.లోకల్ గా ఉండే ఒక పాపులర్ న్యూస్ ఛానల్ కి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ లో అభిమానులకు నచ్చని కొన్ని కామెంట్స్ చేశాడు. అదేంటో ఒకసారి చూద్దాం. ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుతానికి అయితే చేతిలో ఉన్న ఈ మూడు సినిమాలను పూర్తి చేసేసాను. ఉస్తాద్ భగత్ సింగ్ మరో ఆరు రోజులు షూటింగ్ చేస్తే అయిపోతుంది. ఓజీ చిత్రం ఇప్పటికే పూర్తి అయ్యింది. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలను నా సమయం కేటాయించాలని అనుకుంటున్నాను. పార్టీ ని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చెయ్యాలి. అదే నా ప్రధాన లక్ష్యం. అయితే సినిమా నా జీవనాధారం. ప్రస్తుతానికి నా వద్ద కథలు ఏమి లేవు. భవిష్యత్తులో నా రాజకీయ కార్యక్రమాలకు క్లాష్ రాకుండా ఉండే పని అయితే సినిమాల్లో నటిస్తాను. లేదంటే నా పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ని రీ యాక్టీవ్ చేసి సినిమాలను నిర్మిస్తాను' అంటూ చెప్పుకొచ్చాడు పవన్ కళ్యాణ్.

ఆయన మాట్లాడిన ఈ మాటలు అభిమానులను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నాయి. సమయం తీసుకొని అయినా సినిమా చెయ్యండి అన్నా అంటూ అభిమానులు బ్రతిమిలాడుతున్నారు. కానీ అభిమానులు అర్థం చేసుకోవాల్సినది ఒకటి ఉంది. ఆయన సినిమాలకు దూరం అవుతానని చెప్తాడు కానీ, డబ్బు అవసరం ఆయన్ని సినిమాలు కచ్చితంగా చేయిస్తుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వెంటనే ఆయన సినిమాలు చెయ్యకపోవచ్చు గాక, కానీ 2027 లేదా 2028 లో ఆయన కచ్చితంగా సినిమా చేయెుచ్చు. అభిమానులు అధైర్యపడొద్దు అంటూ సోషల్ మీడియా లో పలువురు విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ రెడీ అంటే సురేందర్ రెడ్డి ప్రాజెక్ట్ సిద్ధంగా ఉంది. మరి దీన్ని ఆయన ఎప్పుడు సెట్స్ మీదకు తీసుకెళ్తాడో చూడాలి.

## తోతాపురి మామిడి రైతులకు బిగ్ రిలీఫ్

తిరుపతి, జూలై 23, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. తోతాపురి మామిడికి క్వింటాకు రూ.1,490 మార్కెట్ ధరను నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఈ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. కేంద్రం నిర్ణయం పట్ల రైతులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో వ్యాపారులు, ప్రాసెసింగ్ యూనిట్లు కూడా రైతులకు అండగా నిలిచాయి.ఆంధ్రప్రదేశ్‌లో మామిడి రైతులకు ఊరట దక్కింది. తోతాపురి మామిడికి క్వింటాకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను రూ.1,490గా నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రం నుంచి ప్రకటన విడుదల చేశారు. కేంద్రం, ఏపీ ప్రభుత్వం 50:50 నిష్పత్తిలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ధరను చెల్లిస్తాయి. ఈ డబ్బుల్ని నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్‌లలో జమ చేస్తారు. ఇంటర్వెన్షన్ ధర విషయంపై స్పందించి.. ఆ సమస్యను పరిష్కరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం 2025-26 సంవత్సరానికి ఓమా కింద 1.62 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేయడానికి అవకాశం కలుగుతుంది.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో మామిడి ధరల పడిపోకుండా.. రైతులకు మేలు కలిగింది అంటున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తుంది అన్నారు. రైతుల జీవితాల్లో ఇది వెలుగులు నింపుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు చేస్తున్న కృషిని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు.మరోవైపు మామిడి రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారు. ఆయన చొరవతో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లోని తోతాపురి మామిడి రైతులకు మద్దతుగా వ్యాపారులు ముందుకు వచ్చారు. అలాగే, చాలా ప్రాసెసింగ్ యూనిట్లు కూడా రైతులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. అంతేకాదు ఏపీ ప్రభుత్వం గత వారం కూడా మామిడి రైతుల అకౌంట్‌లలో రూ.260 కోట్లు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనుంది. అలాగే తాజాగా మరో రూ.150 కోట్లు వారి ఖాతాలకు జమ చేయబోతోంది. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం తోతాపురి మామిడి రైతుల్ని ఆదుకునే పనిలో ఉంది.

## గోదావరి పుష్కరాల పనుల్లో అధికారులు

రాజమండ్రి, జూలై 23,గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఘాట్‌లను సుందరీకరిస్తున్నారు. ప్రజలు వచ్చి పుణ్య స్నానాలు చేసి సురక్షితంగా తిరిగి వెళ్లేందుకు రహదారులను కూడా విస్తరిస్తున్నారు. అయితే అన్నింటి కంటే ముఖ్యమైన రైల్వే స్టేషన్ పునఃనిర్మాణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధునాత సౌకర్యాలు కల్పించేందుకు కేంద్రం నుంచి నిధులు మంజూరు అయినప్పటికీ వర్క్స్ మాత్రం టెండర్ దశ దాటి వెళ్లడం లేదు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని కేంద్రం భావించింది. అందుకే అమృత్ భారత్‌స్టేషన్ పథకంలో చేర్చారు. గతంలో ప్రధానమంత్రి మోదీ వర్చువల్‌గా పనులకు శంకుస్థాపన చేశారు. అయితే భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని విస్తరణ పనులు చేస్తే ప్రయోజనం ఉంటుందని స్థానిక నాయకులు చెప్పడంతో పనులను రీడిజైన్ చేశారు. దీంతో మొత్తానికి పనులు ఆగిపోయాయి. స్టేషన్ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే రైల్వే మంత్రిత్వ శాఖ 271.43 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి శంకుస్థాపన చేయడంతో పనులు ఊపందుకుంటాయని అంతా అనుకున్నారు కానీ టెండర్లు దశ దాటి వెళ్లడం లేదు. పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలని ఈ మధ్య రైల్వే అధికారులను రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి కలిసి రిక్వస్ట్ చేశారు. టెండర్లు ఖరారు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం రోజుకు 35 వేల మంది ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గంటలకు దాదాపు పది వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పశ్చిమ భాగంలో కొత్తగా జీ +3 బిల్డింగ్ నిర్మించాలి. తూర్పు వైపు కూడా జీ+5 భవన నిర్మించారు. ఇక్కడ ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేలా ప్లాట్‌ఫామ్‌లు నిర్మించాల్సి ఉంది. 17 ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టుల నిర్మాణం జరగాల్సి ఉంది. ఫుడ్ ప్లాజాలు, ఇతర దుకాణాలకు నిర్మాణాలు చేపట్టాలి. రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కట్టాలి. పార్కింగ్ సౌకర్యాలు అభివృద్ధి చేయాలి. ఇలా చాలా పనులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటి నుంచి వీటిని ప్రారంభించకుంటే పుష్కరాల కాలం నాటికి పూర్తి కావని స్థానిక ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు. అందుకే కచ్చితంగా ప్రారంభించేలా అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నారు

## నాగబాబు మంత్రిపదవి ఇంకా టైముంది....

విజయవాడ, జూలై 23, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు మంత్రి పదవిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. నాగబాబు మంత్రి పదవిపై క్లారిటీ ఇచ్చారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా ఇచ్చిన సంగతి తెలిసిందేజనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్



కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి అంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో, మెయిన్ స్ట్రీమ్ మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నాగబాబుకు మంత్రి పదవి వార్తలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని నాగబాబు భావించారు. అయితే కూటమి పొత్తుల లెక్కల్లో ఆ స్థానం బీజేపీకి వెళ్లగా.. సీఎం రమేష్ అనకాపల్లి ఎంపీగా గెలుపొందారు. అయితే పోటీ చేసే అవకాశం దక్కకపోయినప్పటికీ.. జనసేన అభ్యర్థుల తరుపున, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి నాగబాబు కృషి చేశారు.ఇక ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలుపొంది అధికారంలోకి రావటంతో నాగబాబుకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారంటూ వార్తలు వచ్చాయి. టీటీడీ ఛైర్మన్ చేస్తారని ఒకసారి.. మంత్రి పదవి ఇస్తారని మరోసారి ఇలా రకరకాల కథనాలు వచ్చాయి. చివరకు ఈ కథనాలకు చెక్ పెడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామంటూ టీడీపీ ప్రకటన కూడా ఇచ్చింది. 2024 డిసెంబర్ నెలలో ఏపీ నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ప్రకటించిన సందర్భంలో.. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు టీడీపీ ప్రకటన విడుదల చేసింది. వాస్తవానికి నాగబాబును రాజ్యసభకు పంపుతారని వార్తలు రాగా.. బీజేపీ నుంచి ఆర్. క్రిష్ణయ్య, టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌లను రాజ్యసభకు పంపారు. దీంతో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని టీడీపీ ప్రకటించింది.అయితే ఈ ప్రకటన వచ్చి సుమారు ఏడు నెలలు గడుస్తున్నా నాగబాబుకు మంత్రి పదవి మాత్రం దక్కలేదు. అయితే ఈలోపే నాగబాబును ఎమ్మెల్సీని చేశారు. దీంతో మంత్రివర్గంలోకి మార్గాన్ని సుగమం చేసింది కూటమి. అయితే ఎప్పుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటారనే దానిపై తాజాగా పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చారు.ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కళ్యాణ్ పెదవి విప్పారు. నాగబాబుకు మంత్రి పదవిపై ఇప్పటిదాకా చర్చ జరగలేదన్న పవన్ కళ్యాణ్.. ఈ అంశం గురించి సీఎం చంద్రబాబు ఇప్పటికే తన నిర్ణయం వెల్లడించారని అన్నారు. అయితే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది తానేనని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్న జనసేనాని.. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టినట్లు చెప్పుకొచ్చారు.

## బీజేపీకి జగన్ జై కొడతారా...

విజయవాడ, జూలై 23,వైసీపీ అధినేత జగన్ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొంత సానుకూలతతోనే ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. వైఎస్ గన్ ఢిల్లీకి వెళ్లకపోయినా ఆయన ఇక్కడి నుంచి పార్టీ అగ్రనేతలతో టచ్ లో ఉన్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ కూడా సాఫ్ట్ కార్నర్ గానే వ్యవహరిస్తున్నారని, అదే సమయంలో బీజేపీ పై జగన్ పార్టీ పెద్దగా విమర్శలు చేయకపోవడాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. గతంలో తాము వ్యతిరేకించినప్పుడు ఏపీలో పర్యటించినప్పుడల్లా చంద్రబాబుపైనా, తెలుగుదేశం పాలనపైన విమర్శలు చేసే ప్రధాని నరేంద్ర మోదీ సయితం ఈసారి జగన్ విషయాన్ని ప్రస్తావించకపోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో మిత్రపక్షంగా ఉన్న తమను కాదని, జగన్ ను కూడా చంకన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానం వారిలో బలపడుతుంది.... ఇటీవల వరసగా రెండు సార్లు ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు వచ్చారు. అమరావతి రాజధాని రీలాంచింగ్ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చినప్పుడు జగన్ ప్రస్తావన లేకుండా తన ప్రసంగంలో జాగ్రత్త పడ్డారనిపిస్తుంది. అదే సమయంలో చంద్రబాబు నాయుడును, పవన్ కల్యాణ్, లోకేశ్ లను పొడిగినప్పటికీ జగన్ ను విమర్శించకపోవడాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అలాగే విశాఖకు కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత రెండుసార్లు ప్రధాని మోదీ వచ్చినప్పటికీ బహిరంగ సభలో జగన్ ప్రస్తావన తేవకపోవడాన్ని తప్పుపడుతున్నారు. గత ప్రభుత్వం వైఫల్యం కారణంగానే అని పాసింగ్ రిమార్క్ చేశారు తప్పించి జగన్ అవినీతిపై పెద్దగా మాట్లాడలేదని తెలుగుతమ్ముళ్లు కొంత అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. కేటాయించనున్నారా? ఏదో జరుగుతుందని... ఇక జగన్ కేసుల్లో కూడా ఎలాంటి పురోగతి లేకపోవడాన్ని కూడా వారు ఏదో జరుగుతుందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. జగన్ పై 2014లో నమోదయిన అనేక కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరగడం లేదు. న్యాయస్థానాల్లో అనేక కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. వాటిపై అతీ గతీ లేదని అంటున్నారు. ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ ఎలాంటి పురోగతి లేదు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు ఆరేళ్లు గడుస్తున్నా సీబీఐ కేసును సరిగా దర్యాప్తు చేయకపోయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి తెలుగుదేశం పార్టీ నేతల్లో ఉంది. ఈ కేసుల్లో అనుమానితులైన వారు బెయిల్ పై ఉండటాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. . ఇక చిన్న విషయమూ బయటకు వచ్చినా వెంటనే స్పందించే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు మద్యం కుంభకోణం కేసులో ముందడుగు వేయడం లేదన్న ఉక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తాజాగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా మద్యం కుంభకోణం కేసును ఈడీ సీరియస్ గా తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. చిన్నా చితకా కేసుల్లో హడావిడి చేసే ఈడీ అధికారులు దాదాపు 3,200 కోట్ల రూపాయల కుంభకోణంపై ఎందుకు స్పందిచండం లేదని ప్రశ్నించారు. కేవలం నిందితులను విచారించి వదిలేశారన్న విమర్శలు టీడీపీ నుంచి బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీంతో ఢిల్లీ స్థాయి కమలం నేతలపై అనుమాన బీజం సైకిల్ పార్టీ నేతల్లో బయలుదేరిందనుకోవాలి. ఆ అనుమానం పెరిగి పెద్దది కాకముందే బీజేపీ తగిన చర్యలకు ఉపక్రమించాలని నేతలు కోరుతున్నారు.



# చంద్రబాబు అలా మారిపోయారే...



తిరుపతి, జూలై 23, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజంగా గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. గతంలోమూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో అంతా తానే అయి వ్యవహరించేవారు. ఆయన కూడా ఇతర రాజకీయ నేతల మాదిరిగానే వ్యవహరించేవారు. చంద్రబాబు పై ఒక అపవాదు కూడా ఉండేది. ఎక్కువగా అధికారులపైనే ఆధారపడి పాలన చేస్తారని. అధికారుల ఫీడ్ బ్యాక్ ప్రకారమే నడచుకుంటారనే వారు. నిజానికి అందులో నిజం లేకపోలేదు. 1995 లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అయిన నాటి నుంచి 1999లో, 2014లో గాని అధికారులే చంద్రబాబు పాలనలో ఎక్కువగా పెత్తనం చెలాయించేవారు. ఎన్నికయిన ప్రజాప్రతినిధులు నామమాత్రంగా ఉండేవారు. ప్రజలు ఏమనుకుంటున్నారన్న ఫీడ్ బ్యాక్ ను కూడా అధికారుల నుంచి తీసుకునే వారు. అందుకే తరచూ ఆయన గతంలో కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేవారు. వారంలో ఒకరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ రాష్ట్రంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే వారు. ఇటు జిల్లా కలెక్టర్లు, అటు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు చెప్పిన మాటలనే చెవికి ఎక్కించుకునే వారు. క్షేత్రస్థాయిలో తిరిగే నేతలను పెద్దగా పట్టించుకునే వారు కారు. వారితో సమావేశమ య్యేందుకు కూడా ఇష్టపడే వారు. వారికి సమయం కూడా కేటాయించే వారు కాదు. దీంతో తమకు కావాల్సిన పనులు చేయించుకోవడానికి ముఖ్యమంత్రి కార్యాలయం పైనే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆధారపడే వారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా అదే పరిస్థితి తలెత్తింది. అనేక మంది పార్టీ నుంచి వెళ్లిపోయిన ఎమ్మెల్యేలు తమను కలిసేందుకు కూడా చంద్రబాబు సమయం ఇచ్చేవారు కాదంటూ విమర్శలు చేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబు లో పెను మార్పు కనిపిస్తుంది. తరచూ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరస భేటీలు జరుపుతున్నారు. ఈరోజు నరసరావుపేట, పాతపట్నం ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. రోజువారీ షెడ్యూల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ రోజుకు ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమావేశమవుతున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. .. ఇప్పటివరకు పద్దెనిమిది మంది ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పార్టీ బలోపేతం, నియోజకవర్గంలో సమస్యలు-పరిష్కారాలు, పార్టీ పదవులపై వంటి ప్రధాన అంశాలు అజెండాగా భేటీ జరగనుంది. నియోజకవర్గాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరుగుతున్న తీరు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను కూడా అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారికి అండగా నిలబడతానని భరోసా ఇస్తున్నారు. మరొకవైపు లోకేశ్ కూడా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తుండంతో 2024 తర్వాత చంద్రబాబు పాలనలో పెనుమార్పులు జరిగినట్లు కనపడుతుంది.

# మన వంటింట్లోనే ఉంటుంది... జుట్టు బాగా పెరుగుతుంది!



మన వంటింట్లోనే ఉంటుంది కదా అని చాలామంది నిర్లక్ష్యం చేస్తారు. కానీ అది జుట్టు పెరుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. అదేమిటంటే.. కరివేపాకు. చాలామంది కరివేపాకు కూరల్లో వస్తే తీసి పక్కన పడేస్తారు. దీనిలో ఉండే పోషకాలు మెండు. ఇందులో విటమిన్ ం, ః, అ, ఇ, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, రాగి, జింక్, అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లకు పోషణను అందించి, వాటిని బలపరుస్తాయి. జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది కరివేపాకులో ఉండే ముఖ్యమైన పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు తల చర్మంలోకి చొచ్చుకుపోయి, జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తాయి. దీనివల్ల జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. కరివేపాకులోని బీటా-కెరోటిన్, ప్రొటీన్లు జుట్టు రాలడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. దీనిలోని అమైనో ఆమ్లాలు జుట్టును తయారు చేసే కెరాటిన్ అనే ప్రొటీన్‌కు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించి, జుట్టు కుదుళ్లను బలంగా చేస్తాయి, తద్వారా జుట్టు పల్చబడడాన్ని నివారిస్తాయి. చుండ్రును తగ్గిస్తుంది యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లకు నష్టం కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, జుట్టు రాలడాన్ని, విరిగిపోవడాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు ఆరోగ్యకరమైన తల చర్మం అవసరం. కరివేపాకులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి చుండ్రును తగ్గించడంలో, తలలోని ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో, తల చర్మాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. మృత చర్మ కణాలను తొలగించడం, వెంట్రుకల కుదుళ్లను అన్-లాగ్ చేయడం, రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా కరివేపాకు జుట్టు పెరుగుదలకు సరైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఖాళీ కడుపుతో నమిలితే.. కరివేపాకులోని అమైనో ఆమ్లాలు జుట్టును ఒత్తుగా, దృఢంగా మారుస్తాయి. ఇది మెలనిన్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జుట్టుకు రంగును ఇచ్చే వర్ణద్రవ్యం. దీనివల్ల జుట్టు అకాలంగా తెల్లబడటాన్ని నివారిస్తుంది. జుట్టు మూలాలను బలోపేతం చేసి, మెలనిన్ క్షీణతను నివారించడం ద్వారా జుట్టు సహజ రంగును నిలువుకోవడంలో సహాయపడుతుంది. రోజూ ఉదయం కొన్ని తాజా కరివేపాకులను ఖాళీ కడుపుతో నమలడం వల్ల కూడా శరీరానికి అవసరమైన పోషకాలు అంది, జుట్టు ఆరోగ్యానికి పరోక్షంగా సహాయపడుతుంది. కరివేపాకు నూనె.. కొన్ని కరివేపాకులను తీసుకొని, కొబ్బరి నూనె (లేదా ఆలివ్ నూనె/బాదం నూనె)లో వేసి సన్నని మంటపై ఆకులు నల్లగా మారేవరకు మరిగించండి. చల్లారిన తర్వాత, నూనెను వడగట్టి ఒక సీసాలో నిల్వ చేసుకోండి. ఈ నూనెతో వారానికి రెండు సార్లు తలకు మసాజ్ చేసి, గంట తర్వాత లేదా రాత్రంతా ఉంచి, తేలికపాటి షాంపూతో కడగండి. కరివేపాకు పేస్ట్ ఒక గుప్పెడు కరివేపాకులను మెత్తగా పేస్ట్ చేయండి. ఈ పేస్ట్‌ను రెండు టీస్పూన్ల పెరుగుతో కలిపి తల, జుట్టుకు పట్టించండి. 30-40 నిమిషాలు ఉంచి తర్వాత షాంపూ చేయండి. ఇది చుండ్రును తగ్గించి, జుట్టును తేమగా ఉంచుతుంది. అరకప్పు కరివేపాకు, అరకప్పు మెంతి ఆకులను తీసుకొని, దానికి కొద్దిగా నిమ్మరసం జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ పేస్ట్‌ను తల అంతా అప్లై చేసి 20-30 నిమిషాలు ఉంచి తర్వాత కడగాలి.


# గర్భిణీ స్త్రీలు ఎండి చేపలు తింటున్నారా..?



గర్భిణీ స్త్రీల ఆహారం విషయంలో అనేక సందేహాలు ఉంటాయి, ముఖ్యంగా సంప్రదాయ ఆహార పదార్థాలైన ఎండి చేపల విషయంలో. సాధారణంగా, గర్భిణీ స్త్రీలు ఎండి చేపలు తినడం సురక్షితమే, కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. ఎందుకు సురక్షితం? ఎండి చేపలు పోషకాలతో నిండి ఉంటాయి. వీటిలో ప్రొటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు, విటమిన్ డి, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు గర్భిణీ స్త్రీలకు, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు శిశువు మెదడు, కళ్ళ అభివృద్ధికి తోడ్పడతాయి. విటమిన్ డి ఎముకల ఆరోగ్యానికి, కాల్షియం దంతాల నిర్మాణానికి కీలకం. మెర్క్యూరీ స్థాయిలు: కొన్ని పెద్ద చేపల్లో మెర్క్యూరీ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. అధిక మెర్క్యూరీ శిశువు నాడీ వ్యవస్థకు హానికరం. కాబట్టి, సార్డిన్‌లు, అంజెల్ చేపలు వంటి చిన్న చేపల ఎండిన రూపాలను ఎంచుకోవడం మంచిది. షార్క్, స్వోర్డ్‌ఫిష్, కింగ్‌మెకెరల్ వంటి పెద్ద చేపలకు దూరంగా ఉండాలి. శుభ్రత, నిల్వ: ఎండి చేపలను శుభ్రమైన వాతావరణంలో, పరిశుభ్రంగా తయారు చేసి, నిల్వ చేసినవి మాత్రమే తినాలి. వాటిలో ఎలాంటి శిలీంధ్రాలు (ఫంగస్) లేకుండా చూసుకోవాలి. ఉప్పు శాతం: ఎండి చేపల్లో ఉప్పు శాతం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో అధిక ఉప్పు రక్తపోటుకు దారితీయవచ్చు. కాబట్టి, ఎండి చేపలను తినే ముందు నీటిలో బాగా నానబెట్టి, ఉప్పు తగ్గించి వండుకోవాలి.: ఎండి చేపలను బాగా ఉడికించి తినాలి. పచ్చిగా లేదా సగం ఉడికించిన వాటికి దూరంగా ఉండాలి. మొత్తంగా, గర్భిణీ స్త్రీలు ఎండి చేపలను మితంగా, సరైన జాగ్రత్తలతో తీసుకుంటే పోషక ప్రయోజనాలను పొందవచ్చు. ఏదైనా సందేహం ఉంటే మీ డాక్టర్ లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

# డైటింగ్ చెయ్యకుండా బరువు తగ్గొచ్చా?

ఊబకాయం సమాజంలో ప్రస్తుతం అతిపెద్ద సమస్య. అధిక బరువుతో బాధపడుతున్న వారు బరువు తగ్గడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ప్రతిరోజు జిమ్ కి వెళ్లే వాళ్ళు, విపరీతమైన డైటింగులు చేసేవాళు ్లు, తక్కువ కాలంలో ఎక్కువ బరువు తగ్గాలని అదేపనిగా ఫోకస్ చేసే వాళ్ళు ఉన్నారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. డైటింగ్ లేకుండా కూడా బరువును ఈజీగా తగ్గవచ్చు కొందరు బరువు తగ్గడం కోసం భోజనం మానేసి రకరకాల డైటింగ్ పద్ధతులను ఫాలో అవుతూ ఉంటారు. అయితే బరువు తగ్గాలనుకునేవారు డైటింగ్ ఒకటి చేస్తే సరిపోదు. డైటింగ్ లేకుండా కూడా బరువును ఈజీగా తగ్గవచ్చు. అయితే దానికి ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి పాటించండి బరువు తగ్గాలని భావించేవారు డైటింగ్ చేయక పోయినప్పటికీ కొన్ని పద్ధతులను పాటిస్తే బరువు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకుంటే డైటింగ్ చేయకున్నా



పర్వాలేదు కానీ ఆహార నియమాల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చక్కెర కంటెంట్ ఎక్కువగా ఉండే పానీయాలు తాగకూడదు. టీ, కాఫీల వంటి వాటికి దూరంగా ఉండాలి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి చేస్తే కూడా ఈజీగా బరువు తగ్గుతారు కొవ్వు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ప్రతిరోజు తప్పనిసరిగా వాకింగ్ చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలి. పని లేకుండా అధిక బరువు నుంచి విముక్తి పొందాలంటే పూర్తిగా ఆహారాన్ని మానేయాల్సిన అవసరం లేదు. మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని క్రమ పద్ధతిలో కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. శారీరక వ్యాయామం చేయడం, క్రమ పద్ధతిలో ఎక్సర్సైజులు చేయడం, యోగా వంటివి చేయడం చేయాలి.వర్షాకాలంలో కమబద్ధమైన జీవన విధానాన్ని అలవరచుకుంటే ఊబకాయానికి చెక్ మంచి జీవనశైలి ని అలవర్చుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం వంటి మంచి అలవాట్లను నేర్చుకోవాలి. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి నిద్రపోయే వరకు ఒక మంచి క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవరచుకోవడం వలన ఊబకాయం సమస్య నుండి విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన శరీరాన్ని కూడా పొందవచ్చు.

# రోగనిరోధక శక్తి మరియు జీర్ణక్రియ కోసం లవంగం నీటి ఆరోగ్య ప్రయోజనాలను అన్వేషించండి

ప్రతీ ఇంటా లవంగాలు తప్పని సరిగా ఉంటాయి. వంట ఇంటి మసాలా దినుసుల్లో వినియోగించే ఈ లవంగాలు ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం లవంగాలు అద్భుతమైన ఔషధం. లవంగాలు నేరుగా తీసుకోవటం లేదా ఘాటు ఎక్కువగా ఉంటే నీటిలో వేసుకొని తాగటం వలన మంచి ప్రయోజనాలు ఉంటాయి. పలు రోగాలను నయం చేసే గుణం లవంగాలకు ఉంది. ఆరోగ్య పరంగా లవంగాల ద్వారా వచ్చే ప్రయోనాల గురించి ఆయుర్వే వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నిత్యం లవంగాల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఆహారాన్ని జీర్ణాశయం సులభంగా జీర్ణం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జీర్ణాశయ గోడలను సంర క్షిస్తుంది. దీంతో అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. లవంగాలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల లవంగాల నీళ్లను తాగితే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్ గుణాలు సైతం ఉంటాయి. లవంగాలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది.! లవంగాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యం గా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు



జరుగుతుంది. అలాగే తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అధ్యయనాల ప్రకారం లవంగాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. లవంగాల్లో నైజెరిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు లవంగాల నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. సీజనల్ గా వచ్చే రోగాల నుంచి బయట పడవచ్చని సూ చిస్తున్నారు. ఇలా.. లవంగాల నీళ్ల ను తీసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు.

# ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తింటే ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!



ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ ది మొదటి స్థానం. వీటిల్లో మంచి పోషకాలు ఉంటాయి. సోయాబీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి తినటం ద్వారా ఆరోగ్యం పరంగా ప్రయోజనాలు అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో ప్రొటీన్లతో పాటుగా పలు రకాల విటమిన్లు.. ఐరన్ తో సహా శరీరానికి కావాల్సిన పోషాలు ఉంటాయి. ప్రతీ రోజు సోయాబీన్స్ ను ఉడక బెట్టి కప్పు మోతాదులో తీసుకోవటం ద్వారా ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నిషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవ క్రియలు సక్రమంగా జరుగుతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. హైబీపీ ఉన్నవారికి సోయాబీన్ ఎంతగానో మేలు చేస్తుంది. సోయాబీన్ గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. వీటిని తింటే ఎముక లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. 45 ఏళ్లు దాటిన మహిళ లు మెనోపాజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. సోయాబీన్‌ను తింటే వారి ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. సోయాబీన్‌లో ఐసోఫ్లేవోన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఇలా ఎన్నో రకాల ప్రయోజనాలు








# రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది

## హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్



నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

# మెగా 157 షూట్ పార్ట్ లీక్

## ఇలాంటి వాటిపై చర్యలు తప్పవని టీమ్ హెచ్చరిక


మెగాస్టార్ చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'మెగా 157' సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చిరంజీవి సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తోంది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించిన అధికారిక అప్డేట్లు- ఏవీ బయటకు రాకపోయినా, అభిమానులలో మాత్రం ఉత్కంఠ ఏ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటివరకు షూటింగ్ వివరాలు బయటకు రాకుండా బాగా జాగ్రత్తలు తీసుకుంటున్న బృందానికి.. ఒక చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం కేరళలో జరుగుతున్న షెడ్యూల్‌లో చిరంజీవి - నయనతారపై కీలక సన్నివేశాలు, ఒక పాట చిత్రీకరిస్తుండగా, అందులో భాగంగా ఓ వీడియో లీక్ అయింది. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని గమనించిన చిత్రబృందం తాజాగా అధికారికంగా స్పందించింది.. అలాంటి లీక్‌లను పంచుకోవద్దని .. అభిమానులు మేకర్స్ నుండి వచ్చే అధికారిక అప్డేట్ కోసం ఓపికగా ఉండాలని, లీక్డ్ కంటెంట్‌ను షేర్ చేయకుండా సహకరించాలని బృందం విజ్ఞప్తి చేస్తోంది. 'ఇలా సెట్స్ లోపల తీసిన ఫోటోలు, వీడియోలు బయటకు రావడం వల్ల సినిమా మీద నెగిటివ్ ఎఫెక్ట్ పడుతుంది. పైగా ఇది కేవలం లీక్ కాదు, కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కూడా. ఇలా ఎవరు చేస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ సినిమా జాగ్రత్తగా, ప్రేమతో, ఎంతో కష్టపడి చేస్తున్నారు. అందుకే ఫ్యాన్స్‌కి,



మీడియా వేదికలకి ఒకే అభ్యర్థన, మాకు తోడుగా ఉండండి. అధికారిక సమాచారం రాగానే మేమే మీతో పంచుకుంటాం. మనమంతా కలసి ఈ ప్రాజెక్ట్‌ను అందంగా, బాగుపడేలా చూసుకుందాం. ఎలాంటి లీక్‌లు లేకుండా మనం సమర్థంగా ముందుకు సాగుదాం. మీ ప్రేమ, సహకారం కోసం ధన్యవాదాలు' అంటూ నోట్ విడుదల చేశారు. ఈ వార్త వైరల్ అవుతుంది.

# ట్రైలర్ చూస్తే..ట్రోల్స్ చేసేవాళ్లు ఔట్

## విశ్వంభరపై దర్శకుడు వశిష్ట




మెగాస్టార్ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్‌గా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 2023 దసరా సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌కు మిక్స్‌డ్ స్పందన రాగా, కొన్ని ట్రోల్స్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి, అదే గ్లింప్స్‌ను టార్గెట్ చేసిన ట్రోల్స్‌కి గట్టి సమాధానం ఇవ్వబోతున్నాడట దర్శకుడు వశిష్ఠ. తాజా ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.. గతంలో ట్రోల్స్ ఎలా వచ్చాయో తెలుసు. కానీ ఈసారి ట్రైలర్ చూస్తే ట్రోల్స్ చేసిన వాళ్లే మెచ్చుకుంటారు. సినిమా ఫీల్, గ్రాండియర్, కాన్సెప్ట్ అన్నీ కలిపి చూపించబోతున్నాం అని చెప్పారు. అయితే మొదటి నుంచి కూడా విశ్వంభర.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహాలో ఉంటుందని వార్తలు వచ్చాయి. దీంతో వశిష్ఠ ఈ వార్త పై కూడా స్పందించారు.. 'మనకు మొత్తం 14 లోకాలు ఉంటాయి. కింద 7 ఉండగా.. పైన 7 ఉంటాయి. స్వర్గం, పాతాళం, యమలోకం.. ఇలా వీటన్నింటికీ మెయిన్ లోకం సత్యలోకం.. అదే బ్రహ్మ లోకం. ఇప్పటివరకు చాలామంది డైరెక్టర్స్ తమకు నచ్చిన పద్ధతిలో నచ్చిన లోకాన్ని చూపించారు. కానీ నేను ఇప్పుడు సత్యలోకానికి చూపించబోతున్నాను. విశ్వం మొత్తాన్ని భరించేదే విశ్వంభర. అక్కడ ఉన్న హీరోయిన్ కోసం హీరో 14 లోకాలు దాటి వెళ్తాడు. ఆ సత్యలోకం నుంచి హీరోయిన్‌ను హీరో ఎలా కిందకు తీసుకొచ్చాడు అనేది కథ' అని చెప్పుకొచ్చాడు. ప్రజంట్ ఈ వార్త కూడా వైరల్ అవుతుంది.

# అన్నదమ్ముల అనుబంధం

## అన్నంటే మా అన్నే..ఆనంద్ దేవరకొండ

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు- విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టు- వులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను



ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు.



# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

## హరిహర వీరమల్లుపై నిర్మాత ఎఎం రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేది కలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే




వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.

# హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా పూజలు

## లంకమ్మ తల్లిని దర్శించుకున్న జనసైనికులు మెగా అభిమానులు

అవనిగడ్డ(విజయసారథి):రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన తాజా చిత్రం హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా జనసైనికులు శ్రీ లంకమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసైనికులు, మెగా అభిమానులు అవనిగడ్డలోని గ్రామదేవత శ్రీ లంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. సుప్రసిద్ధ సినీ హీరో, జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి చిత్రం హరిహర వీరమల్లు కావడంతో ఆ చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి పూజలు జరిపించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, దివి ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, చిరంజీవి అభిమాన సంఘం జిల్లా కార్యదర్శి అప్పికట్ల తారక మస్తాన్, నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున రావు (చినబాబు), ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, నీటి సంఘం అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పార్టీ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, గుడివాక శివరావు, బండ్రెడ్డి మల్లికార్జున, బండ్రెడ్డి హరి, రెడ్రౌతు కృష్ణబాబు, సూదాని నందగోపాల్, బచ్చు శ్రీహరి, మత్తి వంశీ, కమతం నరేష్, కటికల అప్పారావు, తుంగల లక్ష్మి, మత్తి శివపార్వతి, గరికపాటి శ్రీను, కోసూరు అవినాష్, తుంగల శ్రీను, తోట మురళీకృష్ణ, గాజుల పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది



. పీలేరు(విజయసారథి):జీవీఎస్ విద్యాదీపం.గ్రేట్ విజన్ సొసైటీ స్వచ్ఛత సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న రామానాయక్ తండా జి.వి.ఎస్ విద్యాదీపం క్లస్టర్ 1 సెంటర్లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు , సందర్శించిన సందర్భంగా పిల్లలతో ముచ్చటిస్తూ విద్య నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని... విద్యకు మించిన ఆయుధం ఈ సృష్టిలోనే లేదని తెలిపారు. పిల్లలతో ఆట,..పాట మాట... లతో విద్యా బోధన చేయాలని విద్య తో పాటు క్రమశిక్షణ నేర్పించాలని పిల్లలు టీవీ మరియు మొబైల్ లకు దూరంగా ఉండాలని అన్నారు. చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. విద్యార్థులందరికీ చేతిరాత బాగా రాయాలని కాపీ రైటింగ్ పుస్తకాలు,రంగులు వేయడానికి క్రీయాన్సు పెన్సిల్స్ పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జివి ఎస్ విద్యాదీపం ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారి పిల్లలు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

## విశ్వహిందూ పరిషత్ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు



జగ్గంపేట(విజయసారథి):ఈనెల 24వ తేదీన గురువారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు గోకవరం గ్రామంలోనితంటికొండ రోడ్డులోని సీఎండీ లేఅవుట్ ప్రాంగణంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నాము. ఈ మెడికల్ క్యాంపులో షుగర్, గుండె, కిడ్నీ, ఎముకల సమస్యలు, స్త్రీల అనారోగ్య సమస్యలు, జనరల్ మెడిసిన్, తదితర ఆరోగ్య సమస్యలకు ప్రముఖ వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తారు..ఈ అవకాశాన్ని గోకవరంతో పాటు, చుట్టు పక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విశ్వహిందూ పరిషత్ రామసేన మరియు బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాసరావు తెలియజేశారు.

# ప్రభాకర్ రాజు అమ్మ జయమ్మ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



సిరివెళ్ల(విజయసారధి):అనంతరం తాజాగా గుంప్రవమాన్ దీన్నే గ్రామానికి చెందిన ఎంపీటీసీ పదవికి మోహన్ రెడ్డి సతీమణి రాజీనామా చేశారని వార్తల్లో రావడం జరిగిందిదీనికి స్పందించిన మోహన్ రెడ్డి కొన్ని ఫ్యామిలీ అనివార్య కారణాలవల్ల ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయడం జరిగిందని భూమా కుటుంబాన్ని ఎప్పటికీ విడి వెళ్లిపోయేదే లేదని. ఆపోజిట్ పార్టీ వాళ్లు కావాలనే దీన్ని రాజకీయం చేస్తున్నారని బ్రతికి ఉన్నంతవరకు భూమా కుటుంబంతోనే కొనసాగుతానని తెలిపిన మోహన్ రెడ్డిఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మోహన్ రెడ్డి అన్న మా కుటుంబ సభ్యుడిని ఎప్పటికీ ఆయన మా వెంటే ఉంటాడని సాక్షి పేపర్లో ఆరోజు ఏవో రాశారు మరి ఈరోజు మోహన్ రెడ్డి అన్న మాతో కలిసి ఉన్నాడు ఈ న్యూస్ కూడా రాస్తారా అనవసర వార్తలు రాయొద్దని ప్రజలకు పనికొచ్చే వార్తలు రాయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారురైతులకు నీరు అందకపోతే ఎంతో కష్టపడి నీటిని అందించామని వైసీపీ నాయకుడు ఈరోజు కూడా రైతుల పక్షాన లేరని ప్రతిపక్షంలో కూడా రైతుల కోసం పోరాడని అధికారం వచ్చాక కూడా మేమే రైతుల వెంట ఉన్నామని వైసీపీ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియవచ్చే రోజుల్లో ఆళ్లగడ్డను ఇంకా అభివృద్ధి బాటలో నడుపుతూ చంద్రబాబు నాయుడు గారితో శభాష్ అనిపించుకుండేలాగా చేసి చూపిస్తానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

# కాల్పుల విరమణకు తానే కారణమని ట్రంప్ 25 సార్లు అన్నారు.. అయినా ప్రధాని మౌనం వీడట్లేదు : రాహుల్ గాంధీ





న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ కు తాను మధ్యవర్తిత్వం వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నప్పటికీ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడట్లేదంటూ విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలపై కేంద్రం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో రాహుల్ మాట్లాడుతూ.. 'భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ చేయించింది నేనే అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారు. కాల్పుల విరమణ చేయించడానికి అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పని కాదు. కానీ, ఈ విషయంపై ప్రధాని ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదు. మౌనంగా ఉంటున్నారు. ఎందుకంటే అదే నిజం కాబట్టి' అని వ్యాఖ్యానించారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఎస్ఎఫ్ఐ




నల్లగొండ సిటీ, జూలై 23 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ కనగల్లు మండల కార్యదర్శి ఇరుగంటి హరిచంద్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ మండలంలో విజయవంతమైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలన్నారు.హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న గురుకుల హాస్టల్స్ భవనాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అక్రం, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆకారపు కుమార్, రఫీ, నాగరాజు, హేమంత్, ధనంజయ, శివ పాల్గొన్నారు.

# తప్పుడు మృతదేహాలు చేరాయి.. బ్రిటన్ కుటుంబాలు ఆరోపణ

న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంలో మరణించిన ఇద్దరు ప్రయాణికులకు సంబంధించి తప్పుడు మృతదేహాలు చేరాయని బ్రిటన్‌కు చెందిన రెండు కుటుంబాలు తెలిపాయి. తమవారి మృతదేహాలను సరిగా గుర్తించలేదని ఆరోపించాయి. బాధిత కుటుంబాల డీఎన్ఏతో ఆ రెండు మృతదేహాల డీఎన్ఏలు మ్యాచ్ కాలేదని బ్రిటన్ కుటుంబాల తరుపు న్యాయవాది జేమ్స్ హీలీ తెలిపారు. డీఎన్ఏ పరీక్షలు తర్వాత 12 లేదా 13 అవశేషాలు బ్రిటన్‌కు పంపినట్లు చెప్పారు. అయితే వాటిలో రెండు మృతదేహాలు సంబంధిత కుటుంబాల డీఎన్ఏతో మ్యాచ్ కాలేదని ఆయన వెల్లడించారు. పరిహారం విషయంలో కూడా బ్రిటన్ కుటుంబాలు పలు ఆరోపణలు చేశాయి.కాగా, ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నట్లు టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా సంస్థ తెలిపింది. అయితే మృతదేహాల తారుమారు గురించి అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. జూన్ 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం హాస్పిటల్ హాస్టల్ బిల్డింగ్‌పై కూలి పేలిపోయింది. విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. కొందరు స్థానికులు కూడా ఈ ప్రమాదంలో చనిపోయారు.



# బంద్ విజయవంతం

## వామపక్ష విద్యార్థి సంఘాలు.....

నర్సంపేట జూలై 23, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన బందు విజయవంతం అయింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ,గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందని.,కేసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయమని, పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని, అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రెండు సంవత్సరలు కావొస్తున్న ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ,విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై సమీక్షా నిర్వహించకుండా, విద్య శాఖ మంత్రిని నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ,విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ,పేద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు.ఈ కార్యక్రమలోఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్,ఏఐఎస్ ఎఫ్ జిల్లా నాయకులు పాలక పవన్ వరుణ్,బానోత్ స్టాలిన్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్,క్రాంతి,ప్రవళిక,కళ్యాణి, శ్వేత,రజిని,నాగేంద్ర,గౌతమ్, నాగరాజు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు....

## సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము...

జమ్మికుంట జూలై 23, ప్రత్యేక అధికారుల పాలనలో ఇల్లందకుంట మండలంలోని గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెల్పూరి రాము, అన్నారు.

# మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖానాల ఏర్పాటు

## పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయశంకర్ భూపాలపల్లి,జూలై 23, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పల్లెలల్లో దవాఖానాలు ఏర్పాటు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఎం నిధులు రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పనిచేసే డాక్టర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలల్లో మరిన్ని దవాఖానాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..గాంధీయ మార్గాన్ని ఆచరిస్తూ, నిరాడంబరతో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కొరకు అనునిత్యం శ్రమిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జన్మదినం సందర్భంగా ఈరోజు రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి, వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ నాయకురాలుగా ఉన్న మీనాక్షి నటరాజన్ హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, సింప్లిసిటీగా ఉంటుందన్నారు. ఆమె సాధారణ రీతిలో పార్టీ కార్యక్రమాలకు హాజరవ్వడం జరుగుతుందని, అటు ఢిల్లీకి వెళ్ళినా, ఇటు హైదరాబాద్ కు వచ్చినా ఫ్లైట్ లో కాకుండా రైలులో ప్రయాణం చేస్తుందని అన్నారు.

# బియ్యం బకాసురులు

## విజయవాడ రేషన్ మాఫియా డాన్ "సురేష్" హవా! పూర్ణానందపేట నుంచి వన్‌టౌన్ దాకా అక్రమ బియ్యం వ్యాపార సామ్రాజ్యంప్రత్యేక కథనం ?

"విజయ సారథి" ప్రత్యేక అన్వేషణ.విజయవాడ(విజయసారథి): విజయవాడ నగరంలో రేషన్ మాఫియా దందా రోజురోజుకు విస్తరిస్తోంది. ముఖ్యంగా పూర్ణానందపేట ప్రాంతం కేంద్రంగా పనిచేస్తున్న డాన్ సురేష్ పేరు ఇప్పుడు ప్రభుత్వ యంత్రాంగానికి కూడా పగటి కలలాగా మారింది. వన్‌టౌన్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని, వేల బస్తాల బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఈ మాఫియా నెట్వర్క్‌కి ఉన్న అధికార, రాజకీయ అండ మరింత భయానకంగా ఉంది.

అధికారుల మౌన సమ్మతి – ముడుపుల మత్తు. సురేష్ రేషన్ దందాకు సంబంధించి విపరీతమైన ఆధారాలు ఉన్నప్పటికీ, విజిలెన్స్ మరియు సివిల్ సప్లై శాఖ అధికారులు అతడిపై ఎలాంటి గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు.

అయితే అసలు విషయం ఇదే: "అందరికి వాటాలు ఇస్తున్నా? దందా ఏలాంటిదైనా సాఫీగా సాగిపోతుంది?"అనేలా వ్యవహరిస్తున్నాడు సురేష్. అధికారులు కానీ, ప్రభుత్వం కానీ ఎవరూ అతడిని తాకలేరు.

సురేష్ అంటే హడలెత్తే పరిస్థితి విజయవాడలో "సురేష్" అని పేరు వింటే అధికారులకు వణుకు పట్టే పరిస్థితి. అతని అక్రమ చట్రంలో అనేక రేషన్ డీలర్లు, బియ్యం గోదాములు, లారీ ట్రాన్స్‌పోర్టులు, అంతే గాక పలు పోలీస్ స్టేషన్ల వరకు సంబంధాలు ఉండడం నిజంగా ఆందోళన కలిగించేది.




కూటమి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న తరుణంలో, సురేష్ లాంటి మాఫియాలు ప్రభుత్వానికి సవాల్‌గా మారుతున్నాయి. అధికార కూటమి ప్రభుత్వం ఎంతగా కట్టడి చేసేందుకు ప్రయత్నించినా ? ఈ రేషన్ మాఫియా వ్యవస్థను అదుపు చేయలేని పరిస్థితి ఏర్పడింది.

ఎవరీ సురేష్? ఎక్కడి నుంచి వచ్చాడు? పూర్ణానందపేటలో చిన్నవాడిగా బియ్యం ట్రాన్స్‌పోర్ట్ పేరుతో మొదలుపెట్టిన సురేష్, కొద్ది సంవత్సరాల్లోనే వన్‌టౌన్ ప్రాంతాన్ని తన దందా కేంద్రంగా మార్చాడు. ఇప్పుడు విజయవాడలో అధిక మొత్తంలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ ద్వారా పంపిణీకి ఇతడే కీలక ముద్దాయిగా ఉన్నాడు.

నిఘా పెంచండి ? చర్యలు తీసుకోండి: సురేష్‌తో సంబంధాలున్న రేషన్ డీలర్లపై నిఘా ఉంచాలిఅతడి ఫైనాన్స్ మూలాలు బయటపెట్టాలిపోలీస్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు ఎంతవరకు పాలుపంచుకుంటున్నారో విచారణ జరపాలిసురేష్‌ను అడ్డుకునే ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలి

"రేషన్ హక్కు ? ప్రజల హక్కు!' 'అది కొన్ని వందల కుటుంబాలకు బ్రతుకుపాధి. అలాంటి నిత్యావసర సరుకులను మాఫియా ముట్టడిలోకి వెళ్లేలా వదిలేస్తే, సామాజిక న్యాయానికి తూట్లు పడి ప్రజల నమ్మకాన్ని కోల్పోతారు.విజయవాడలోని ఈ అక్రమ రేషన్ సామ్రాజ్యాన్ని చీల్చివేయాలి. సురేష్ పై విచారణ, అరెస్టులు కావాలి. ఇది ప్రజా సంక్షేమాన్ని కోరే "విజయ సారథి గళం!

## ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలంజగపతినగరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సుధా మాధురి మాట్లాడుతూ దమ్ములో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే నాట్లువేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు సూచించడం జరిగింది. అలాగే కౌలు కార్డులు మరియు క్రాప్ ఇన్సూరెన్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ దివ్యశ్రీ మాట్లాడుతూ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు సబ్సిడీ వివరాలు రైతులకు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఈవో సురేష్ వివిఏ రమ్య రైతులు కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగే జాతీయ మహిళా సాధికారితకు సంభందించిన కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలి



ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది
ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ
జాతీయ మహిళా సాధికారిత కు కాన్ఫరెన్స్ విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది
రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్
- జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం
జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి(విజయసారథి):సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగే జాతీయ మహిళా సాధికారిత కు సంభందించిన కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుదవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు , రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్యప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ సూర్యదేవర, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఓ ఎస్ డి, పెట్టన్న చౌదరి, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, టిటిడి ఈ.ఓ. శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య లతో కలసి సెప్టెంబర్ 14, 15 తేదీలలో తిరుపతి నందు జరిగే జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ దేశం మొత్తం మీద 31 అసెంబ్లీలు ఉన్నాయి ప్రతి అసెంబ్లీలో కూడా వివిధ రకాల కమిటీలు ఉంటాయన్నారు. పార్లమెంటు స్పీకర్ గారు నూతన ఒరవడి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ కమిటీలలో మహిళా కమిటీలు కూడా ఉంటాయి ఈ కమిటీల ద్వారా అనేక సమస్యలపై చర్చలు జరుగుతుంటాయి అన్నారు. ప్రతి సమస్యను స్పీకర్ డిప్యూటీ, స్పీకర్ పరిష్కరించాలంటే కష్టమైన పని అని అసెంబ్లీలో వివిధ రకాల కమిటీలు ఉంటాయని ఒక కమిటీ ఒక్కక్క విషయం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే మహిళ సాధికారతకు సంబంధించిన ఒక కమిటీ కూడా ఉందని ఆ కమిటీలలో వారు సమస్యలపై చర్చించి అసెంబ్లీకి వారి తరఫునుంచి చర్చ విధానాలను తెలియజేయడం, పరిష్కారం మార్గాలను అన్వేషించి స్పీకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీలో చర్చించిన అంశం ను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. న్యాయపరమైన వంటి సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. లోకసభ స్పీకర్ గారు ప్రతి లోక సభలో కూడా ప్రతి సమస్యపై కూడా ఒక ప్రత్యేకమైన చర్చ ఉండాలని ఆ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల వాళ్ళు కూడా భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఆ కమిటీ ద్వారా చర్చ జరిగిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు సరైనవి అయితే రాష్ట్ర అభివృద్ధికి సరైన నిర్ణయం చేయడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అసెంబ్లీలో వారం రోజులు పాటు చర్చలు కాకుండా సంవత్సరానికి 60 రోజులు చర్చలు జరిగేలా జరగాలని 60 రోజులు కూడా రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం జరిగేలా ఉండాలని లోకసభ స్పీకర్ తెలిపారు అని అన్నారు. బాంబేలో ఈ మధ్యకాలంలో ఎస్టిమేట్ కమిటీ అలాగే ఎస్సీ ఎస్టీ లకు సంబంధించి సమావేశం కూడా జరిగిందని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మహిళ లకు సంబంధించిన కమిటీ ఏర్పాటు చేసే అవకాశం రావడం జరిగిందని తెలిపారు. మహిళా సాధికారత కమిటీలు తిరుపతి జిల్లాలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో మహిళా సాధికారత సంబంధించిన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కమిటీకి ప్రతి రాష్ట్రాన్ని కూడా ఐదు ఆరు మంది సభ్యులు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. వీరందరూ కూడా రెండు రోజులు వారి సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించి ఆ రిపోర్టుని పార్లమెంట్, అసెంబ్లీ ద్వారా గాని చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే తిరుపతి జిల్లాలో వేదికగా మహిళా సాధికారత సంబంధించిన కాన్ఫరెన్స్ నిర్వహించడం అదృష్టంగా భావించడం జరుగుతుందని తెలిపారు.. ఇది ఒక మంచి కార్యక్రమం అని మేము కార్యక్రమంలో భాగస్వామ్యం అవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమమును ఎక్కడా జరగని విధంగా కమిటీల వాళ్ళందరికీ అకామిడేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మీ అందరి సహకారం కావాలని, మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇది ఒక మంచి అవకాశం అని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశం అనంతరం కాన్ఫరెన్స్ కు హాజరైన వారికి శ్రీకాళహస్తి దైవ దర్శనం ,శ్రీసిటీ, శ్రీహరికోట వంటి ప్రదేశాలలో సందర్శించడం జరుగుతుందని అన్నారు. మన రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు కూడా నిర్వహణ కూడా అదే రోజు ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానులు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. మహిళల విషయంలో డ్వాక్రా వ్యవస్థ దేశ స్థాయిలో ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో ఉన్నంత మహిళాభ్యుదయం ఇంకెక్కడా లేదని తెలిపారు. మహిళా సాధికారత కమిటీలు పార్లమెంట్ లో 31 మంది ఉంటారని అలాగే ఒక రాష్ట్రానికి 6 మంది వరకు కమిటీ మెంబర్లు ఉంటారని, మన రాష్ట్రంలో ఈ సమావేశం నిర్వహించాలని అనుకున్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు. ఈ సమావేశం తిరుపతిలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో నిర్వహించడం జరగనున్నదని మొదటిగా దైవ దర్శనాలతో మొదలై 14 న ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని సమావేశం అనంతరం కమిటీ వారికి చంద్రగిరి కోటలో సౌండ్ అండ్ లైట్ షో ప్రదర్శనకు చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని, అలాగే 15 వ తేది శ్రీకాళహస్తి ప్రసస్తిని , కళంకారీ కళల ప్రశస్తిని కూడా తెలియజేసేలా ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు చెప్పారని తెలిపారు. ఈ పర్యటనను కమిటీ వారికి గుర్తు ఉండేలా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. ఈ సమావేశం నిర్వహణకు తిరిగి 15 రోజుల తరువాత మళ్ళీ సమావేశం నిర్వహించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్, ఇతర జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు.జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 14 , 15 తేదీలలో జరిగే జాతీయ మహిళా సాధికారత కాన్ఫెరెన్స్ కు లైజన్ ఆఫీసర్ ల ఏర్పాటు, భద్రత, వసతి, సమావేశ వేదిక సంబందించిన



అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కాన్ఫెరెన్స్ విజయవంతం అయ్యేలా విధులు కేటాయించిన అధికారులు పనిచేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా 34 మండలాలు 7 మున్సిపాలిటీలు, నాలుగు రెవెన్యూ డివిజన్ల కలిగి ఉందని స్పీకర్ కు తెలియజేశారు. జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు సంభందించిన ఆజెండ్ ను సంబంధిత అధికారులతో కలిసి తయారు చేయడం జరిగిందని తెలిపారు. కాన్ఫరెన్స్ కు సమావేశం అయ్యే అతిధులకు స్వామివారి దర్శనం,సమావేశ వేదిక, అకామిడేషన్, బోజన వసతి, రవాణా, భద్రత ఏర్పాట్ల పై ప్రణాళిక బద్దంగా ప్లాన్ చేయడం జరిగిందని తెలిపారు. 14, 15 తేదీలలో రెండు రోజులు కాన్ఫెరెన్స్ ఉందని వివిధ హోటల్ లలో అధితులకు బస ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని ప్రదేశాలలో భద్రతా కట్టుదిట్టంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, కాన్ఫెరెన్స్ కు లైజన్ అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల కాన్ఫెరెన్స్ అనంతరం 16 వ తేదీన అతిధులు శ్రీసిటీ, శ్రీహరికోట తదితర ప్రాంతాలలో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి , డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, ఎల్.ఎల్.ఎ లు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుదీర్ రెడ్డి, నెలవెల విజయశ్రీ, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరపతి , శ్రీకాళహస్తి , సూళ్ళూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, అడిషినల్ ఎస్.పి.రవిమనోహరా చారి, శాప్ చైర్మన్ రవి నాయుడు, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదా శివం, హస్త కళా కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్సూన్ రెస్పాన్స్ టీం మూడు షిఫ్ట్ లలో విధులు నిర్వహించాలి

.విజయవాడ(విజయసారథి):నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం,ఎమినిటీ, శానిటరీ, ప్లానింగ్ సెక్రటరీలతో ఏర్పాటుచేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీం మూడు షిఫ్ట్ లలో విధులు నిర్వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్, రథం సెంటర్, బందర్ రోడ్, బెంజ్ సర్కిల్, బెంజ్ సర్కిల్ నుండి రామవరప్పాడు నేషనల్ హైవే సర్వీస్ రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాన్సూన్ రెస్పాన్స్ టీం తమ తమ పాయింట్లలో ఉదయం 6 గంటలకు మొదలై మూడు షిఫ్ట్ లలో విధులు నిర్వహించాలని, వర్షం వచ్చినా రాకపోయినా ఖచ్చితంగా మాన్సూన్ రెస్పాన్స్ టీం తమ తమ పాయింట్లు విధులు నిర్వహించాలని, వర్షం వచ్చిన వెంటనే పది నిమిషాలలో రోడ్డుపైన నీటి నిల్వలు ఉ





ఒడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి టీం తమ వద్ద నీటి నిల్వలు తీసేందుకు అవసరమైన పరికరాలు ముందుగానే సమకూర్చుకోవాలని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, అధికారులను ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, చీఫ్ సిటీ ప్లానర్ ముగ్గురు సమన్వయంతో మాన్సూన్ రెస్పాన్స్ టీం సమర్ధవంతంగా పనిచేయాలని, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి నోడల్ ఆఫీసర్గా వ్యవహరించాలని అన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com